RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:148 SUNDAY ,NOVEMBER 08 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :148 ఆదివారం, నవంబర్ 08, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




## సెక్యూరిటీ గార్డ్ టూ డ్రగ్స్ కింగ్‌పిన్



●రూ. కోట్లలో గంజాయి దందా నడుపుతున్న అస్సాం కేటుగాడి గుట్టురట్టు..! ●ఒడిశా నుంచి హైదరాబాద్‌కూ అక్రమ రవాణా.. నెలకు 50 కిలోల విక్రయం ● సందేశాలు అదృశ్యమయ్యే సాంకేతికతతో బురిడీ.. 10 నెలల్లో రూ. 2 కోట్ల బిజినెస్ ●అస్సాం ముఠాలోని ఐదుగురిని పట్టుకున్న ఈగల్ ఫోర్స్.. 25 కేజీల గంజాయి స్వాధీనం

2

## దీపావళి శుభాకాంక్షలు




తెలంగాణ పత్రిక' పాఠకులకు ఏజెంట్లకు ప్రకటనకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు
తెలంగాణ పత్రిక ప్రతినిధి సెక్రటేరియట్
ఈ వెలుగుల పండుగ మీ ఇంట అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షిస్తున్నాం.
ఇట్లు,
వెంకన్న
చైర్మన్ -- తెలంగాణ పత్రిక యాజమాన్యం మరియు సిబ్బంది

## పట్టభద్రుల పోరు

### మూడు పార్టీల వ్యూహాత్మక వేట..




ఎమ్మెల్సీ ఎన్నికలపై సర్వశక్తులు..
మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్, వరంగల్ ఖమ్మం నల్గొండ స్థానాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రత్యేక దృష్టి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:**రాష్ట్రంలో రెండు పట్టభద్రుల శాసనమండలి ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్, వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల స్థానాలకు సంబంధించి ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పావులు కదుపుతున్నాయి. సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా, విద్యావంతులు మరియు పట్టభద్రుల మద్దతును కూడగట్టేందుకు ఈ పోరును పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఓటర్ల నమోదు నుంచే 2లో

## కొడంగల్ అభివృద్ధికి రూ.9,053 కోట్ల బూట



హకీంపేటలో మెగా రైతు మేళా ప్రారంభం
రైతులు, పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి
మూడు రోజుల కొడంగల్ పర్యటనకు శ్రీకారం..

**కొడంగల్/హకీంపేట (నవంబర్ 07) తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి మూడు రోజుల పర్యటనకు శనివారం శ్రీకారం చుట్టారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో నిర్వహిస్తున్న మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.రైతు మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించి వ్యవసాయ యంత్రాలు, మిగతా2లో

## పట్టణ పేదలకు తీపి కబురు

### 4 ప్రధాన నగరాలకూ 'ఇందిరమ్మ టవర్స్..

●వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండల్లో జీం5 ఇళ్ల నిర్మాణం..
●ఒక్కో కార్పొరేషన్‌లో 480 ఫ్లాట్లు.. త్వరలోనే ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్
●నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయమన్న మంత్రి పొంగులేటి



## మౌనమే వ్యూహం.. కార్యాచరణే ప్రత్యుత్తరం

## ఫామ్‌హౌస్ నుంచి రణక్షేత్రంలోకి బీఆర్ఎస్



2028 లక్ష్యంగా కేసీఆర్ చాణక్యానికి కేటీఆర్ వేగం..
సభలు, యాత్రలు, చేరికలతో క్షేత్రస్థాయి పునర్వైభవం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల అనంతరం తెలంగాణ రాజకీయంలో అనేక ఊహాగానాలు, చర్చలు చోటుచేసుకున్నాయి. అయితే, గులాబీ దళపతి కేసీఆర్ నిశ్శబ్దాన్ని బలహీనతగా భావించిన ప్రత్యర్థులకు ఇటీవల మారిన పరిణామాలు స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బాహ్య ప్రపంచానికి మౌనంగా అనిపిస్తున్నా, ఎర్రవల్లి మిగతా2లో

తెలంగాణలో కాషాయ జెండాయే లక్ష్యం

## ముగ్గురు నేతలతో బీజేపీ కొత్త వ్యూహం..!



**తెలంగాణ పత్రిక ప్రతినిధి మెదక్ జిల్లా:** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన సంస్థాగత వ్యూహాలకు పదును పెడుతోంది. పార్టీ జాతీయ నాయకత్వం ప్రకటించిన రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌ల జాబితాలో తెలంగాణకు ఒక ఇన్‌ఛార్జ్, ఇద్దరు సహ ఇన్‌ఛార్జ్‌లను నియమించి తన ప్రాధాన్యతను చాటుకుంది. రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా సునీల్ బన్సల్‌ను కొనసాగిస్తూనే, సహ ఇన్‌ఛార్జ్‌లుగా అభయ్ పాటిల్, రేఖా శర్మలను అప్పగించింది. తెలంగాణకు ఒకేసారి ఇద్దరు సహ ఇన్‌ఛార్జ్‌లను నియమించడం పార్టీ చరిత్రలోనే తొలిసారి కావడం గమనార్హం. పూర్తి స్థాయి బాధ్యతల్లో సునీల్ బన్సల్ మిగతా2లో



## ధరల మంట..

### పండుగ పూటా దిగులు పంటే..

ఉప్పు, పప్పు భగ్గుమంటే.. పేదోడి దీపావళి ఎలా..?

**తెలంగాణ పత్రిక ప్రతినిధి వరంగల్ జిల్లా:** దీపావళి అనగానే అందరికీ గుర్తుకువచ్చేది కొత్త బట్టలు, నోరూరించే పిండి వంటల పరిమళాలు, ప్రమిదల వెలుగులు. కానీ ఈసారి సామాన్య, మధ్యతరగతి కుటుంబాల ఇళ్లలో ఆనంద సందడి కంటే నిత్యావసరాల ధరల మంటలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. పండుగ వచ్చిందంటే పిండి వంటలు చేసుకుందామన్నా, పూజా సామాగ్రి కొందామన్నా సామాన్యుడికి చేతిలో డబ్బులు చాలడం లేదు. మిగతా2లో

**నేడు దీపావళి పండుగ సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. సోమవారం పత్రిక వెలువడదు. పునఃదర్శనం మంగళవారం**

## మహా ముఠా గుట్టురట్టు



9 ఏళ్ల గంజాయి దందాకు ఈగల్ ఫోర్స్ చెక్ డ్రగ్ డాన్ నీతూబాయి అరెస్ట్..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:**డూల్‌పేట నుంచి నానక్‌రామ్‌గూడ వరకు తొమ్మిదేళ్లుగా సాగుతున్న గంజాయి సామ్రాజ్యానికి ఈగల్ ఫోర్స్ చెక్ పెట్టింది. 13 కేసుల్లో పరారీలో ఉంటూ పోలీసుల కళ్లుగప్పుతున్న మోస్ట్ వాంటెడ్ డ్రగ్ డాన్ కాలాపతి నీతూబాయిని సాంకేతిక నిఘాతో ఈగల్ ఫోర్స్ బృందాలు పట్టుకున్నాయి..మంగళ్‌హాట్ వైపు ఆటోలో వెళ్తుండగా ఆకస్మికంగా దాడి చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు సమయంలో ఆమె మిగతా2లో

# కొడంగల్ అభివృద్ధికి రూ.9,053 కోట్ల బాట

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో నిర్వహిస్తున్న మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. రైతు మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించి వ్యవసాయ యంత్రాలు, ఆధునిక సాగు పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. అనంతరం పారిశ్రామికవేత్తలతో సమావేశమై పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల అవకాశాలపై చర్చించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నవంబర్ 8న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. బొంరాస్‌పేటలో రూ. 4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, రూ. 3 కోట్లతో నిర్మించిన పోలీస్‌స్టేష న్ నూతన భవనాలను ప్రారంభించనున్నారు. అలాగే కొడంగల్ నియోజకవర్గంలో రహదారులు, విద్య, వైద్యం, పరిశ్రమలు, రవాణా రంగాలకు సంబంధించి మొత్తం రూ. 9,053. 48 కోట్ల అంచనా వ్యయంతో 13 అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నవంబర్ 9న హకీంపేటలో నిర్వహించే భారీ ప్రసంగించనున్నారు. ఈ సభకు పది జిల్లాల నుంచి వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# పట్టభద్రుల పోరు మూడు పార్టీల వ్యూహాత్మక వేట..

రాష్ట్రంలో రెండు పట్టభద్రుల శాసనమండలి ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్, వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల స్థానాలకు సంబంధించి ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పావులు కదుపుతున్నాయి. సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా, విద్యావంతులు మరియు పట్టభద్రుల మద్దతును కూడగట్టేందుకు ఈ పోరును పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.**ఓటర్ల నమోదు నుంచే వ్యూహాలు** పట్టభద్రుల నియోజకవర్గాల్లో ప్రతిసారీ కొత్తగా ఓటర్ల జాబితా తయారవుతుంది. గతంలో నమోదైనవారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉండటంతో, ప్రధాన పార్టీలన్నీ ఓటర్ల నమోదు ప్రక్రియపైనే ప్రధానంగా దృష్టి పెట్టాయి. నిర్ణీత గడువు నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న యువతను ఓటర్లుగా చేర్పించేందుకు నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపోటములను ఎక్కువగా ప్రభావితం చేసేది ఓటర్ల నమోదే కావడంతో, అన్ని పార్టీలు ఆ దిశగానే తమతమ శ్రేణులను అప్రమత్తం చేశాయి.

**అధికార కాంగ్రెస్: యంత్రాంగ బలం, సంక్షేమమే అస్త్రం**

అధికార కాంగ్రెస్ పార్టీ ఈ రెండు స్థానాలనూ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించి, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వపరంగా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఉద్యోగ నియామకాల అంశాలను పట్టభద్రులకు వివరించాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ శ్రేణులను రంగంలోకి దించి ఓటర్ల నమోదును వేగవంతం చేస్తున్నారు.

**బీఆర్ఎస్: పట్టు నిలుపుకునే పోరు.. ప్రభుత్వ వ్యతిరేకతే అస్త్రం**

ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రాధాన్యత కలిగినవిగా భావిస్తోంది. గతంలో ఈ స్థానాల్లో ఉన్న పట్టును చాటుకోవాలని, ముఖ్యంగా విద్యావంతులు, నిరుద్యోగుల్లో ఉన్న అంశాలను తమకు అనుకూలంగా మలచుకోవాలని ఆ పార్టీ వ్యూహం పన్నుతోంది. ఉమ్మడి జిల్లాల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఇన్‌ఛార్జులను నియమించారు. అభ్యర్థుల ఎంపిక కంటే ముందు ఓటర్ల నమోదు మరియు క్షేత్రస్థాయి పరిశీలనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. క్షేత్రస్థాయి సమస్యలను ప్రస్తావిస్తూ పట్టభద్రులను తమవైపు తిప్పుకోవడానికి గులాబీ దళం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.

**బీజేపీ: గత విజయాల స్ఫూర్తి.. పెరిగిన ఆత్మవిశ్వాసం**

భారతీయ జనతా పార్టీ గతంలో పట్టభద్రుల స్థానాల్లో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని బరిలోకి దిగుతోంది. పట్టణ ప్రాంత విద్యావంతులలో జాతీయ భావజాలం, కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల ఉన్న సానుకూలతను తమకు కలిసి వచ్చే అంశంగా ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. సమర్థులైన నేతలను బరిలో నిలిపి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గట్టి పోటీ ఇవ్వాలని కసరత్తు చేస్తున్నారు. విద్యావంతులలో పార్టీకున్న మద్దతును ఈ ఎన్నికల ద్వారా నిరూపించుకోవాలని ప్రణాళికలు రచిస్తున్నారు.**తేల్చనున్న ఓటరు నాడి** సాధారణ ఎన్నికలకు భిన్నంగా పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్ల నిర్ణయం చాలా విలక్షణంగా ఉంటుంది. నిరుద్యోగం, ఉద్యోగ అవకాశాలు, స్థానిక అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండే పట్టభద్రులు ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఉత్కంఠ రేపుతోంది. ముసాయిదా మరియు తుది ఓటర్ల జాబితాల ప్రకటన అనంతరం ఈ రాజకీయ పోరు మరింత రసవత్తరంగా మారనుంది...!

# సెక్యూరిటీ గార్డ్ టూ డ్రగ్స్ కింగ్‌పిన్

హైదరాబాద్‌లో కోట్లాది రూపాయల విలువైన గంజాయి దందా నడుపుతున్న అంతర్రాష్ట్ర కింగ్‌పిన్ భాస్కర్ హజారికా ఆటను ఈగల్ ఫోర్స్ బృందం కట్టడి చేసింది. ఒకప్పుడు కడుపు నింపుకోవడానికి సెక్యూరిటీ గార్డుగా పనిచేసిన వ్యక్తి, తక్కువ కాలంలోనే కోట్లు ఆర్జించేందుకు మత్తు పదార్థాల నెట్‌వర్క్ నిర్వాహకుడిగా మారడం ఈ కేసులో అధికారులను సైతం ఆశ్చర్యపరిచింది. సెక్యూరిటీ గార్డ్ నుంచి అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ వరకు.. అసోంలోని లఖింపూర్ జిల్లా నారాయణ్‌పూర్ ప్రాంతానికి చెందిన భాస్కర్ హజారికా 2014లో ఉపాధి కోసం హైదరా బాద్‌కు వచ్చాడు. రెండేళ్ల పాటు సెక్యూరిటీ గార్డుగా పనిచేసి, సొంత ఊరికి వెళ్లివచ్చిన అనంతరం ఆహార పంపిణీ సంస్థల్లో (స్విగ్గీ, జొమాటో) డెలివరీ బాయ్‌గా కూడా పనిచేశాడు. 2020 నుంచి 2023 వరకు మళ్లీ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తూనే, లోపల గంజాయి విక్రయాలు ప్రారంభించాడు. తొలుత ఒడి శాకు చెందిన పితారంజన్ నాయక్ నుంచి గంజాయి తెప్పించి చిన్న చిన్న ప్యాకెట్లుగా అమ్మడం మొదలు పెట్టాడు. క్రమంగా తన వ్యాపారాన్ని విస్తరించి పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. 2024లో సైబరా బాద్ పరిధిలో ఇతనిపై వరుసగా మూడు మత్తు పదార్థాల విక్రయ కేసులు నమోదు కాగా, అరెస్టై బెయిల్‌పై బయటకు వచ్చినా వైఖరి మార్చుకోలేదు. 2024 మార్చిలో జైలు నుంచి బయటకొచ్చాక అస్సా ం నుంచి మరికొందరిని తీసుకొచ్చి, 2025 జూన్ నాటికి ఒడిశాకు చెందిన మరికొందరు సరఫరాదా రులతో చేతులు కలిపాడు. నెలకు 40 నుంచి 50 కిలోల గంజాయిని విక్రయిస్తూ.. కేవలం 10 నెలల వ్యవధిలోనే సుమారు రూ. 2 కోట్ల విలు వైన దందా నిర్వహించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**సాంకేతికతతో క్రయవిక్రయాలు..!**

గంజాయి విక్రయాల్లో భాస్కర్ పూర్తిగా ఆధునిక సాంకేతికతను వాడుకున్నాడు. పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు సామాజిక మాధ్యమాల వేదికగా 24 గంటల్లో సందేశాలు అదృశ్యమయ్యేలా సెట్టింగ్స్ చేసుకునేవాడు. ఆన్‌లైన్ చాటింగ్ ద్వారానే గంజాయి చేరవేయాల్సిన ప్రాంత సమాచారం పంపి, కస్టమర్ల నుంచి డిజిటల్ లేదా నగదు రూపంలో చెల్లింపులు స్వీకరించేవాడు. నిందితుడి బ్యాంకు ఖాతాను పరిశీలిస్తే కేవలం ఒకటిన్నర సంవత్సరంలోనే రూ. 1.45 కోట్ల లావాదేవీలు క్రెడిట్స్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. పోలీసులు దాడులు నిర్వహించారు ఒడిశా నుంచి కొరియర్లు రైల్వే స్టేషన్‌కు గంజాయి తీసుకొచ్చి, ప్రేమ్‌నగర్‌లోని భాస్కర్ ఇంటికి వెళ్లారనే పక్కా సమాచారంతో ఈగల్ ఫోర్స్ దాడులు నిర్వహించింది. అక్కడున్న 25 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు భాస్కర్‌తో సహా అస్సాంకు చెందిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఈగల్ డీఎస్పీ మధుమోహన్ రెడ్డి వెల్లడించారు.

# పట్టణ పేదలకు తీపి కబురు 4 ప్రధాన నగరాలకూ 'ఇందిరమ్మ టవర్స్..

అల్పాదాయ వర్గాల ఎల్ఐజీకు అందించే ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ పథకాన్ని రాష్ట్రంలోని ప్రధాన నగరాలకు విస్తరించా లని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్ కోర్ పరిధిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ ఇళ్ల నిర్మాణం మాదిరిగానే వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా టవర్స్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో కార్పొరేషన్ పరిధిలో 480 ఫ్లాట్ల చొప్పున నిర్మించేందుకు అధికారులు సన్నాహాలు ప్రారంభి ంచారు. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి అనువైన స్థలాల గుర్తింపుపై వరంగల్, హనుమ కొండ జిల్లాల రెవెన్యూ అధికారులు దృష్టి సారిం చారు. హైద రాబాద్ పరిధిలో 10 అంతస్తుల్లో టవర్ల నిర్మాణం చేపట్టగా, గ్రేటర్ వరంగల్‌లో మాత్రం జీ+5 (+ం5) అంత స్తుల్లో నిర్మించనున్నారు. ఈ పథకం వరంగల్ తూర్పు, వరం గల్ పశ్చిమ నియోజకవర్గాలతో పాటు 42 విలీన గ్రామాలకు వర్తించనుంది. ఎంపికైన లబ్ధిదారులకు ఉచితంగా స్థలాన్ని కేటాయించడంతో పాటు నిర్మాణ వ్యయంలో రూ. 5 లక్షలను ప్రభుత్వం రాయితీగా అందిస్తుంది. మిగతా ఖర్చును లబ్ధిదారులే భరించాల్సి ఉంటుంది.

**మొత్తం 30 వేలకు పైగా దరఖాస్తులు**

వరంగల్ మహానగరపాలక సంస్థ పరిధిలో రెండు పడక గదుల ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 30 వేల కు పైగానే ఉంది. వీరంతా ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎల్-2 (గ్ర-2) జాబితా కోసం వేచి చూస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యధికంగా 20 వేల మంది దరఖా స్తుదారులు ఉండగా, నిబంధనల ప్రకారం ఇంటింటి సర్వే చేపడితే అందులో 10 వేల నుంచి 12 వేల మంది వరకు ఎంపికయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం దూపకుంటలో 2,00 0, తిమ్మాపూర్‌లో 320, దేశాయిపేటలో 200, పైడిపల్లిలో 70 ఇళ్లు సిద్ధంగా ఉన్నాయి. ఇక్కడి లబ్ధిదారులు గతేడాది నుంచి కేటాయింపుల కోసం నిరీక్షిస్తున్నారు. తూర్పు నియోజకవర్గంలో లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటింటి సర్వే పూర్తయినప్పటికీ, ఇళ్ల కేటాయింపు తరచూ వాయిదా పడుతోంది.

**త్వరలో నోటిఫికేషన్ జారీ**

ఈ నాలుగు కార్పొరేషన్లలో జీం5 అంతస్తుల్లో టవర్ల నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో స్థలా లను గుర్తించారు. హైదరాబాద్ పరిధిలోని టవర్స్ ఇళ్ల ఎంపిక తరహాలోనే ఇతర ప్రాంతాల్లోనూ విధివిధానాలు, అర్హతలు ఖరారు చేయాలని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లో లబ్ధిదారులు తమ వాటాగా రూ. 6 లక్షల చొప్పున చెల్లిస్తుండగా, ఈ నాలుగు ప్రాంతాల్లో లబ్ధిదారుల వాటాను కొంత తక్కువగా నిర్ణయించే అవకాశం ఉంది. ఈ నాలుగు కార్పొరేషన్లలో ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత మిగతా జిల్లా కేంద్రాల్లోనూ ఇందిరమ్మ టవర్స్‌ను నిర్మిస్తారు.రాష్ట్రంలోని నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ కార్పొరేషన్లలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని, త్వరలోనే ఇందుకు సంబంధి ంచిన నోటిఫికేషన్ జారీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

# మౌనమే వ్యూహం.. కార్యాచరణే ప్రత్యుత్తరం ఫామ్‌హౌస్ నుంచి రణక్షేత్రంలోకి బీఆర్ఎస్

అసెంబ్లీ ఎన్నికల అనంతరం తెలంగాణ రాజకీయంలో అనేక ఊహాగానాలు, చర్చలు చోటుచేసుకున్నాయి. అయితే, గులాబీ దళపతి కేసీఆర్ నిశ్శబ్దాన్ని బలహీనతగా భావించిన ప్రత్యర్థు లకు ఇటీవల మారిన పరిణామాలు స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బాహ్య ప్రపంచానికి మౌనంగా అనిపిస్తున్నా, ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం కేంద్రంగా రాజకీయ చదరంగంలో కేసీఆర్ పక్కా వ్యూహరచన సాగిస్తున్నారని, రాబోయే సవాళ్లకు బలమైన పునాది వేస్తున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కేసీఆర్ చాణక్యం: పునాది బలోపేతం, భవిష్యత్తుకు మార్గదర్శనం ఎన్నికల ఫలితాల అనంతరం కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపి శ్రేణులను సమాయత్తం చేయడమే కేసీఆర్ తొలి ప్రాధాన్యంగా పెట్టుకున్నారు. అందులో భాగంగానే గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న కమిటీలను పునర్వ్యవస్థీకరించే క్రమంలో రద్దు చేసి, నూతన కమిటీల ఏర్పాటు మరియు నాయకుల శిక్షణ బాధ్యతను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అప్పగించారు. సాంకేతికంగా సరికొత్త శకానికి నాంది పలుకుతూ డిజిటల్ పద్ధతిలో సభ్యత్వ నమోదును నిర్వహించాలని నిర్ణయించడం పార్టీలో వ్యూహాత్మక మార్పునకు నిదర్శనంగా నిలుస్తోంది. సుదీర్ఘ అనుభవం కలిగిన ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులను పార్టీలో భాగస్వామ్యం



చేయడం ద్వారా ఓటమి అనేది కేవలం తాత్కాలికమేననే విశ్వాసాన్ని ప్రజలలో నింపే ప్రయత్నం జరుగుతోంది. కేటీఆర్, హరీశ్‌రావుల నేతృత్వంలో క్షేత్రస్థాయి పోరాటాలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రజాసమస్యలు, భూ వివాదాలు, విద్యారంగ సమస్యలపై ఇప్పటికే స్పష్టమైన ఆందోళన కార్యక్రమాలను రూపొందించి ముందుకు తీసుకెళుతున్నారు.

**కేటీఆర్ శరవేగ అడుగులు: సభలు, యాత్రలు, చేరికలు**

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పుడు క్షేత్రస్థాయి పోరాటానికి ప్రత్యక్ష నాయకత్వం వహిస్తున్నారు. నిర్మల్‌లో రైతు గర్జన సభ, మేడిగడ్డ నుంచి చేపట్టే బస్సు యాత్రల ద్వారా ప్రజా సమస్యలను ఎండగట్టేందుకు సమాయత్తమవుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సభలతో పాటు, ప్రధానంగా పోటీ ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించడం ఆయన రాజకీయ పరిణతికి అద్దం పడుతోంది. ప్రతిష్టాత్మక 'దీక్షా దివస్' సందర్భంగా భారీ బహిరంగ సభకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. 2009 నవంబరు 29న తెలంగాణ ఉద్యమ మలుపుగా మారిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ఈ సభను నిర్వహించనున్నారు. తెలంగాణ భవన్‌లో వివిధ పార్టీల నుంచి సీనియర్ నేతలు, యువజన, మైనారిటీ విభాగాల నాయకులు కేటీఆర్ సమక్షంలో చేరుతుండటం గమనించదగ్గ పరిణామం. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఓటర్ల నమోదు, నియోజకవర్గాల సమీక్షలను స్వయంగా పర్యవేక్షిస్తూ కేటీఆర్ పార్టీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు.

**రాజకీయ పోటీలు, భవిష్యత్తు పరీక్షలు**

అధికార, ప్రతిపక్ష పార్టీల వ్యూహాల నడుమ రాబోయే నిర్మల్ సభలు, నిజామాబాద్ పర్యటనలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు బీఆర్ఎస్ కార్యాచరణకు కీలక మైలురాళ్లుగా నిలవనున్నాయని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ రణక్షేత్రంలో గులాబీ పార్టీ అనుసరిస్తున్న తీరు రాబోయే రోజుల్లో రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది...

# తెలంగాణలో కాషాయ జెండాయే లక్ష్యం: ముగ్గురు నేతలతో బీజేపీ కొత్త వ్యూహం..!

తెలంగాణలో అధికారమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన సంస్థాగత వ్యూహాలకు పదును పెడుతోంది. పార్టీ జాతీయ నాయకత్వం ప్రకటించిన రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌ల జాబితాలో తెలంగాణకు ఒక ఇన్‌ఛార్జ్, ఇద్దరు సహ ఇన్‌ఛార్జ్‌లను నియమించి తన ప్రాధాన్యతను చాటుకుంది. రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా సునీల్ బన్సల్‌ను కొనసాగిస్తూనే, సహ ఇన్‌ఛార్జ్‌లుగా అభయ్ పాటిల్, రేఖా శర్మలను అప్పగించింది. తెలంగాణకు ఒకేసారి ఇద్దరు సహ ఇన్‌ఛార్జ్‌లను నియమించడం పార్టీ చరిత్రలోనే తొలిసారి కావడం గమనార్హం.

**పూర్తి స్థాయి బాధ్యతల్లో సునీల్ బన్సల్**

రాష్ట్ర పార్టీ సంస్థాగత వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌కు అధిష్ఠానం మరల పూర్తిస్థాయి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు ఇచ్చింది. తెలంగాణలో క్షేత్రస్థాయి పరిస్థితులు, స్థానిక నేతల బలహీనతలు, బలాబలాలపై ఆయనకు పూర్తి అవగాహన ఉంది. గతంలో ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా వంటి కీలక రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణా నికి ఆయన అందించిన వ్యూహాలు సత్ఫలితాలనిచ్చాయి. బెంగాల్ బాధ్యతలతో పాటు తెలంగాణను కూడా పర్యవేక్షించాల్సి ఉన్నందున, ఆయన నెలకు కనీసం రెండుసార్లు రాష్ట్రంలో పర్యటించేలా కార్యచరణ రూపుదిద్దుకుంది. బూత్ స్థాయి నిర్మాణం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల బలోపేతం వరకు కొత్త బృందంతో కలిసి ఆయన ముందుకు సాగనున్నారు.

**దక్షిణ తెలంగాణపై రేఖా శర్మ దృష్టి**

సహ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన రేఖా శర్మ ప్రధానంగా దక్షిణ తెలంగాణ జిల్లాలపై దృష్టి సారించనున్నారు. పార్టీకి ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో బలమైన పునాది లేని ప్రాంతాల్లో సంస్థాగత రూపురేఖలను మార్చడం ఆమె ప్రధాన బాధ్యతగా కనిపిస్తోంది. రాష్ట్ర పదాధికారుల సమావేశాల్లో పాల్గొంటూ, జిల్లా, మండల స్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి నివేదికలను సిద్ధం చేసే పనిలో ఆమె నిమగ్నమయ్యారు.

**ఓబీసీ, కిసాన్ మోర్చాల బాధ్యతల్లో అభయ్ పాటిల్**

గతంలో రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించిన అభయ్ పాటిల్‌ను ఇప్పుడు సహ ఇన్‌ఛార్జ్‌గా కొనసాగిస్తూ ఆయనకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో అత్యంత కీలకమైన ఓబీసీ మోర్చా, కిసాన్ మోర్చా వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యతను ఆయన చూసుకుంటున్నారు. తెలంగాణ రాజకీయాల్లో బీసీ ఓటు బ్యాంక్, రైతు వర్గాల ఓట్లు నిర్ణయాత్మకమైనవి. కరువు, రుణమాఫీ, పంట నష్టపరిహారం వంటి రైతు సంబంధిత అంశాలు వేడెక్కుతున్న తరుణంలో కిసాన్, ఓబీసీ మోర్చాల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ భావిస్తోంది.

**ముందున్న ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల సమరం**

కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఈ త్రయానికి రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు మొదటి ప్రధాన పరీక్షగా మారనున్నాయి. అధికార కాంగ్రెస్, బలమైన క్యాడర్ ఉన్న బీఆర్ఎస్‌లను తట్టుకుని క్షేత్రస్థాయిలో ఓటర్లను ఆకట్టుకోవడం కమలం నేతలకు సవాలుగా మారింది. కొత్త ఇన్‌ఛార్జ్‌ల ఆధ్వర్యంలో బూత్ స్థాయి కమిటీల పునర్నిర్మాణం ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాలి.

# మహా ముఠా గుట్టురట్టు: 9 ఏళ్ల గంజాయి దందాకు ఈగల్ ఫోర్స్ చెక్ డ్రగ్ డాన్ నీతూబాయి అరెస్ట్..

మంగళ్‌హాట్ వైపు ఆటోలో వెళ్తుండగా ఆకస్మికంగా దాడి చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు సమయంలో ఆమె వద్ద నుంచి రూ. 1.59 లక్షల నగదుతో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**ఐటీ ఉద్యోగులు, విద్యార్థులే లక్ష్యంగా దందా**

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని 2017 నుంచి నీతూబాయి ఈ నెట్‌వర్క్‌ను నడుపుతోంది. నానక్‌రామ్‌గూడలోని లోథాబస్తీ కేంద్రంగా ఒక కిరాణా దుకాణాన్ని ఏర్పాటు చేసి, కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున గంజాయి విక్రయాలు సాగించేది. నీతూబాయి, ఆమె కుటుంబ సభ్యులపై ఇప్పటివరకు 30కి పైగా ఎన్డీపీఎస్, ఎక్సైజ్ కేసులు నమోదయ్యాయి.

**రూ. కోట్లలో అక్రమ ఆస్తులు**

గంజాయి అమ్మకాల ద్వారా సంపాదించిన నల్లధనంతో గచ్చిబౌలి, లంగర్ హౌస్ ప్రాంతాల్లో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. గతంలో ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) జరిపిన దాడుల్లో భారీగా నగదు, గంజాయి లభించాయి. అంతేకాకుండా, గతంలోనే ఆమెకు చెందిన 16 బ్యాంకు ఖాతాల్లోని రూ. 1.53 కోట్ల నగదును అధికారులు ఫ్రీజ్ చేయగా, రూ. 2 కోట్ల విలువైన స్థిరాస్తులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద స్వాధీనం చేసుకున్నారు.

**సినిమా ఫక్కీలో తప్పించుకుని.. చివరకు చిక్కి..**

2024 మార్చిలో పీడీ యాక్ట్ కింద జైలుకు వెళ్లిన నీతూబాయి, విడుదలయ్యాక గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉంటూ మళ్లీ దందా మొదలుపెట్టింది. గత జూన్ నెలలో నానక్‌రామ్‌గూడలోని ఆమె నివాసంపై ఈగల్ ఫోర్స్ ఆకస్మిక దాడులు జరిపి, గంజాయి కొనుగోలుకు వచ్చిన 47 మందిని అదుపులోకి తీసుకుంది. ఆ సమయంలో అధికారుల రాకను పసిగట్టి చాకచక్యంగా తప్పించుకున్న నీతూబాయి, ఈసారి మాత్రం ఈగల్ ఫోర్స్ టెక్నికల్ టీమ్ పక్కా నిఘాతో దొరికిపోయింది. ఆమె అక్రమ ఆస్తులపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# ధరల మంట.. పండుగ పూటా దిగులు పంట..

దీపావళి అనగానే అందరికీ గుర్తుకువచ్చేది కొత్త బట్టలు, నోరూరించే పిండి వంటల పరిమళాలు, ప్రమిదల వెలుగులు. కానీ ఈసారి సామాన్య, మధ్యతరగతి కుటుంబాల ఇళ్లలో ఆనంద సందడి కంటే నిత్యావసరాల ధరల మంటలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. పండుగ వచ్చిందంటే పిండి వంటలు చేసుకుందామన్నా, పూజా సామాగ్రి కొందామన్నా సామాన్యుడికి చేతిలో డబ్బులు చాలడం లేదు.

**ఉప్పు, పప్పు.. అన్నీ భారమే!**

గత ఏడాదితో ఉంది పోలిస్తే ఈసారి ప్రతీ వస్తువు ధర ఆకాశాన్ని అంటుతోంది. రోజువారీ వంటల్లో వాడే ఉప్పు, కందిపప్పు, చక్కెర, వంటనూనెల ధరలు ఒక్కసారిగా విపరీతంగా పెరగడంతో వంటింటి బడ్జెట్ తలకిందులైంది. "ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు" అన్నట్లుగా పరిస్థితి తయారైంది. ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నప్పటికీ, ఇతర సరుకుల ధరలు రెట్టింపు కావడం వల్ల నెలసరి ఖర్చులు దాటిపోతున్నాయి.

**అప్పు చేసి పండుగ చేయాలా?**

ఆదాయాలు పెరగకపోయినా, ఖర్చులు మాత్రం ఆకాశాన్ని తాకుతుండటంతో గృహిణులు, రోజువారీ కూలీలు, చిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పిల్లల సరదాలు, పండుగ సంప్రదాయాలు కాదనలేక, బడ్జెట్ సర్దుబాటు కాక చివరికి అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడుందని వాపోతున్నారు.

**ప్రభుత్వం స్పందించాలి:**

ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదవాడి బతుకు మారడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగ సీజన్‌లో కృత్రిమ కొరత సృష్టిస్తున్న దళారులు, అక్రమ నిల్వదారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు సబ్సిడీ ధరకు నిత్యావసర సరుకులు అందించి, పండుగ వేళ నిజమైన వెలుగులు నింపాలని కోరుతున్నారు.

# ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం

**-నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు అవకాశం**

**-అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా విస్తృత ప్రచారం నిర్వహించాలి**

**-పోలింగ్ కేంద్రాల వారీగా గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల జాబితాలను కారణాలతో సహా ప్రదర్శించాలి**

**-సర్ -2026 ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

**-సీ. సుదర్శన్ రెడ్డి**

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 07 ( తెలంగాణ పత్రిక )

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ )-2026 ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ూ×=-2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్ బి. శ్రీరాములుజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో ూ×=-2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని



అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.సర్ -2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు మరోసారి తమ ఫారాలను సమర్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నవంబర్ 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన వ్యక్తులు తమ వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి ఓటరు జాబితాలో పేరు చేర్చుకోవాలని




సూచించారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

**పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాలను ప్రదర్శించాలి**

గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన (ఏ ఎస్ డి ) ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాల రూపంలో ప్రదర్శించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఆయా ఓటర్ల పేర్లు జాబితాలో చేర్చకపోవడానికి గల కారణాలను కూడా స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు.ఈ వివరాలను ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పోలింగ్ కేంద్రాల వారీగా అందుబాటులో ఉంచాలని సూచించారు. జాబితాల్లోని వివరాలను పారదర్శకంగా ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు.

**ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు ఆన్‌లైన్ సౌకర్యం**

ఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు.ఈ సమావేశంలో ఎలక్షన్ డిటి విజయ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



కరీంనగర్ నవంబర్ 7 తెలంగాణ పత్రిక

కేశవపట్నంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్.జి.ఎఫ్. అండర్--14 బాలుర వాలీబాల్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి భక్తు అకిరా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పి.ఈ.టి. బత్తిని శ్రీధర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని పాఠశాల చైర్మన్ డాక్టర్ పోల్సాని సుధాకర్ రావు, ప్రధానో పాధ్యాయుడు డాక్టర్ రితీష్, డైరెక్టర్ లలిత కుమారి అభినందించారు. విద్యార్థిని రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినికి శిక్షణ అందించిన పి.ఈ.టి. బత్తిని శ్రీధర్ గౌడ్‌ను కూడా పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది

**-ముప్పారంలో రూ.24 లక్షలతో రెండు అంగన్వాడీ భవనాలు**



ధర్మసాగర్, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):

చిన్నారుల ఎదుగుదలకు సొంత భవనాలే బంగారు బాటలు వారి భవిష్యత్తుకు భరోసాగా ముప్పారం గ్రామంలో రెండు అంగన్వాడీ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ పథకం కింద రూ. 24 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ భవనాలకు గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక శనివారం శంకుస్థాపన చేశారు. ఒక్కో భవనానికి రూ.12 లక్షల చొప్పున నిధులు కేటాయించగా, బీసీ కాలనీలో ఒకటి, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మరొకటి నిర్మించనున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ మూడు నెలల్లో రెండు అంగన్వాడీ భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, స్మశానవాటిక పనులను సైతం త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొల్లపల్లి వెంకటరాజం, మాజీ ఎంపీటీసీ పెద్ద శ్రీనివాస్, వార్డు సభ్యులు శ్వేతా విద్యాసాగర్, నరెడ్ల రాజేష్, కర్నే రాధ, చిట్యాల సునీత బాలస్వామి, మాజీ ఉపసర్పంచ్ వేములకొండ రజిత బిక్షపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ చామల రమేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రఘోత్తం రెడ్డి, రవీందర్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో దీపాల వెలుగులు నిండాలి

**-సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలి : ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 7

దమ్మపేట: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులంతా ఈ దీపావళి పండుగను తమ సొంత ఇళ్లలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని అశ్వారావుపేట శాసనసభ్యుడు జారె ఆదినారాయణ ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు. దమ్మపేట మండలం గండుగులపల్లి శిబిర కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి 'మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పోస్టర్‌ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. దీపావళి పర్వదినాన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులంతా తమ సొంత ఇళ్లలో దీపాలు వెలిగించి కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కలను నెరవేరుస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు. ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాటేదాన్ లో అనుమతులు లేని భారీ షెడ్ల నిర్మాణాలు

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 07 తెలంగాణ పత్రిక

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాటేధన్ ఇండస్ట్రియల్ ఏరియాలో నిబంధనలకు విరుద్ధంగా భారీ కట్టడాలు వెలుస్తున్నాయి. ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండానే కొందరు యజమానులు కమర్షియల్ షెడ్లు, గోదాముల నిర్మాణాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.స్థానికంగా లభించిన సమాచారం ప్రకారం... కాటేధన్ పారిశ్రామిక ప్రాంతంలో ఒక భారీ కమర్షియల్ షెడ్ (గోదాము) నిర్మాణం దాదాపు తుది దశకు చేరుకుంది.భవనానికి మెటల్ షీట్లు అమర్చడంతో పాటు, ప్రహరీ గోడల



పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే, ఈ నిర్మాణానికి సంబంధించి మున్సిపల్ లేదా టౌన్ ప్లానింగ్ అధికారుల నుండి ఎలాంటి అధికారిక అనుమతులు లేవని తెలుస్తోంది.పారిశ్రామిక పరిసరాల్లో నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటించాల్సి ఉన్నప్పటికీ, ఇవేవీ పట్టించుకోకుండా రాత్రి పగలు తేడా లేకుండా పనులు జరుపుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం జరుగుతున్నా, సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ కట్టడాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, కాటేధన్ ఏరియాలో జరుగుతున్న ఈ అనధికారిక షెడ్డు నిర్మాణంపై తక్షణమే విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యనాథస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవానికి సర్పంచ్‌కు ఆహ్వానం



ధర్మసాగర్, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):

ముప్పారం గ్రామంలోని పురాతన శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ట్రస్టు సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్‌ను ఆలయ ట్రస్టు సభ్యులు కలిసి వేడుకలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయ పునఃవ్యవస్థాపకులు శివసాని ప్రవీణ్ రవీంద్ర వార్షికోత్సవ కార్యక్రమాల వివరాలను సర్పంచ్‌కు తెలియజేశారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులంతా వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటిపల్లి రేణుక, వెంకట్, వార్డు సభ్యులు నరెడ్ల రాజేష్, వెల్దండి శ్వేత, ఏఈ నిఖిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, మాజీ సర్పంచ్ గొల్లపల్లి వెంకటరాజం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, గుంటిపల్లి సంపత్ కుమార్, వేములకొండ భిక్షపతి, వజ్ర వీరన్న, వెల్దండి సాగర్, చిట్యాల రాజు, భరత్, గై పద్మ, బాణాల రమ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ



**-మృతుల కుటుంబాలకు సానుభూతి.. ప్రమాద బాధితులకు, అనారోగ్యంతో ఉన్న వారికి భరోసా**

పెద్దవంగర, నవంబర్ 7:

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం పెద్దవంగర మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి మృతుల కుటుంబాలను, ప్రమాద బాధితులను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా చిన్నవం గరలో పకనాటి దేవేందర్ రెడ్డి, బోడేపల్లి నగేష్, భావోజి తండాలో దారావత్ లచ్చిరామ్, గుంటుక నరేష్, చిట్యాలలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన దండు హరీష్, పాక వెంకటేష్, పోచారంలో బండారి స్పందన, వడ్డేకొత్తపల్లిలో బండారి వెంకన్న తల్లి బం డారి రాములమ్మ, పెద్దవంగరలో బంగారి వెంకన్న, చిలుక బుచ్చమ్మ, వల్లపు రామస్వామి కుటు ంబాలను ఎమ్మెల్యే



పరామర్శించారు. అదేవిధంగా ఉప్పరిగూ డెం గ్రామంలో అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుంపాల శ్యామ్ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆ యా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్వి ని రెడ్డి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోడ్డు ప్రమా ద బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఆప్తులను కోల్పో యిన కుటుంబాలు ధైర్యంగా ఉండాలని, అనా రోగ్యం తో బాధపడుతున్న వారు త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండ



గా ఉంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రంగు మురళి గౌడ్, మాజీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు నెమరుగో మ్ముల ప్రవీణ్ రావు, వేణుగోపాల్ రావు జిల్లా కార్యదర్శి దంతలపెల్లి రవి, కార్యవర్గ సభ్యులు నంకె పెల్లి రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్, సీతారామ్ నాయక్ వన్నీరు వేణు, ప్రధాన కార్యదర్శి అనపురం శ్రీనివాస్, ముసుకు శోభన్, చిలుక దేవేంద్ర, మెట్టు నగేష్, గోపాల్ నాయక్,శ్యామ్ సుందర్ రెడ్డి,గద్దల ఉప్పలయ్య చిలుక సంపత్, రవి, కర్ణాకర్, జాటోత్ వెంకన్న, రాంరెడ్డి యూత్ నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్



# న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత సహాయం పొందండి

**-మొగుళ్ళపల్లి మండల పారా లీగల్ వాలంటర్ మంగళపల్లి శ్రీనివాస్..**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్ 7

న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మొగుళ్ళపల్లి పారాలీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా నవంబర్ 9 తేది నేషనల్ లీగల్ సర్వీసెస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొగుళ్ళపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలకు,అణగారిన వర్గాల వారికి ఎస్సి, ఎస్టి, దీజ, మైనార్టీ వర్గాల వారికి, 3లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి ఉచిత న్యాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ఉద్దేశ్యం అని అన్నారు. వివిధ కేసుల్లో ఉన్న వ్యక్తులు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకుని, వారి విలువైన సమయాన్ని ఆదా చేసుకుని,సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ఉచిత న్యాయం సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 15100 లో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :( తెలంగాణ పత్రిక) నవంబర్ 7

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని అధిక శబ్దం, వాయు కాలుష్యానికి కారణమయ్యే టపాసులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు తావులేకుండా చూసుకోవాలని తెలిపారు. దీపావళి పర్వదినం జిల్లా ప్రజలందరి ఇళ్లలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## దీపావళి దుకాణాలను తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ తహసీల్దార్ మురళి

**-నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.. వ్యాపారులకు హెచ్చరిక**

**-అగ్నిమాపక భద్రతా పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి**



తెలంగాణ పత్రిక/దమ్మపేట/ నవంబర్ 7

దీపావళి పండుగను పురస్కరించుకుని దమ్మపేట మండలంలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాలను డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ తహసీల్దార్ మద్దినేని మురళి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. దుకాణాల సమీపంలో ఎవరూ బాణాసంచా పేల్చకూడదని హెచ్చరించారు. ప్రతి దుకాణం వద్ద తప్పనిసరిగా ఇసుక, నీరు, ఫైర్ సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా వ్యాపారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనలు ఉల్లంఘించకుండా దీపావళి వేడుకలు సురక్షితంగా జరిగేలా సహకరించాలని తహసీల్దార్ మురళి కోరారు.

# పొలాస వెయ్యి లింగాల దేవాలయంలో శనిశ్వరుడికి ప్రత్యేక పూజలు

**-సహస్ర లింగాలకు కుంకుమ జలాభిషేకం**

జగిత్యాల, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని సహస్ర లింగాల దేవాలయంలో మాస శివరాత్రి నరకచతుర్దశి సందర్భంగా ఆలయ ఫౌండర్ చైర్మన్ నలమాస గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం నవగ్రహాలకు ప్రత్యేక పూజలు సహస్ర లింగాలకు కుంకుమ జలంతో అభిషేకం నిర్వహించారు. ఆలయంలో శని దేవుడికి పూలతో ప్రత్యేక అలంకరణ చేసిన అనంతరం తైలాభిషేకం మంగళహారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలినాటి శని అర్ధాష్టమ శని శని పీడల నుండి విముక్తి కలిగించి కుటుంబాలను కాపాడాలని భక్తులు శనిదేవుడిని వేడుకున్నారు. సహస్ర లింగాలకు నిర్వాహకులు భక్తులు ప్రత్యేకంగా కుంకుమ జలంతో అభిషేకం పంచామృతాభిషేకం చేశారు. భక్తులందరూ స్వామి వారికి అభిషేకించి మంగళ హారతులు ఇచ్చారు.



భక్తులందరికీ బ్రాహ్మణులు ఆశీర్వాదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జగిత్యాల సమీపంలో గల సూర్య దస్వశీతరి ఆలయంలో సుప్రభాత సేవా విశ్వక్సెన ఆరాధన స్వామి వారికి అభిషేకం కార్తీక దీపం అఖండ నవజ్యోతుల ప్రజ్వలన విష్ణు చరిత్ర సప్తహ పారాయణం గ్రంధం ఆవిష్కరణ అస్టాదశ శక్తిపీఠం కలశ స్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని మార్కండేయ దేవాలయం శివాలయం విద్యానగర్ రామాలయం వద్ద నవగ్రహాలకు భక్తులు పూజలు చేసి శని దేవుడికి నువ్వుల నూనెతో అభిషేకించారు. ఈ సందర్భంగా పొలాస సహస్ర లింగాల ఆలయ ఫౌండర్ చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం ఆనందం ఐశ్వర్యంతో పాటు సమస్యల నుండి విముక్తి కలగాలని శుభం కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. వివాహం కాని వారికి తొందరగా వివాహం జరగాలని సంతానం కాని వారికి సంతానం కలగాలని గ్రహపిడలు తోలగాలని ఆరోగ్యం ఐశ్వర్యశీ కలగాలని ఐశ్వరుడిని వేడుకున్నట్లు గంగాధర్ వివరించారు. తప్పకుండ పార్వతీ పరమేశ్వరుడు భక్తుల కోరికలు తీరుస్తాడని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎన్నం కిషన్ రెడ్డి డాక్టర్ వడ్ల గట్ట రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ లత మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్ సహాయ కోశాధికారి గోప స్వాతి భారతాల గీత మురళి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్య అభివృద్ధి కోసం శరీర దాన అంగీకార పత్రం

**-కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బొంకూరి గంగారావు**

జగిత్యాల, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బొంకూరి గంగారావు తన మరణానంతరం దేహాన్ని వైద్య కళాశాలకు అప్పగించడానికాను శనివారం జగిత్యాల వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుభాష్ కు మరియు అనాటమీ విభాగానికి తన అంగీకార పత్రాన్ని అందజేసి శరీరదాతగా వైద్య కళాశాలలో పేరు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శరీర దానం కోసం అంగీకారం తెలిపిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బొంకూరి గంగారావుతో పాటుగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా: సుభాష్ జగిత్యాల రోటరీ క్లబ్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్ క్రిటికల్ కేర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా: శ్రీపతి అనాటమీ విభాగం వైద్యుడు డా: శ్రీనివాస్ ఉన్నారు. శరీరదాన నిర్ణయం



గురించి గత కొద్ది రోజుల నుండి ఆలోచించి తన కుటుంబ సభ్యులకు ముందుగానే తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా గంగారావు వివరించారు. శరీర దానం ద్వారా మానవ శరీర నిర్మాణాన్ని మరింత సమగ్రంగా అర్థం చేసుకోవడానికి వైద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యంతో తాను నిర్ణయించుకుని అంగీకార పత్రం అందజేయడం జరిగిందని శరీర దానంపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వైద్య విజ్ఞానంకు తోడ్పాటునందించాలని గంగారావు కోరారు. శరీర దానం అంగీకార పత్రం అందజేసినందుకుగాను వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా: సుభాష్ దానపత్రం అందజేసిన బొంకూరి గంగారావు కు సహకరించిన జగిత్యాల రోటరీ క్లబ్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. శరీరదానం అనేది వ్యక్తి స్వచ్ఛంద నిర్ణయం. మరణం సంభవించినప్పుడు శరీరాన్ని సమయానికి సంబంధిత మెడికల్ కాలేజీకి అందించేందుకు కుటుంబ సభ్యులకు ముందస్తు సమాచారం ఉండటం చాలా ముఖ్యమనీ వారి సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సుభాష్ వివరించారు. శరీరదానం గురించి సమాజంలో ఇంకా అనేక సందేహాలు, అపోహలు ఉన్నాయనీ సంప్రదాయాలు కుటుంబ విశ్వాసాలు అంత్యక్రియలపై ఆందోళనల వల్ల కొందరు వెనుకడుగు వేస్తారనీ అందువల్ల వైద్య నిపుణులు సామాజిక సంస్థలు స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు సరైన సమాచారాన్ని అందించాలని కోరారు.

# తెలంగాణ కరువు నివారణకు కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

**-కేంద్రం ప్రభుత్వం పక్షపాత వైఖరి విడాలి**

**-తెలంగాణకు 20వేల కోట్ల తక్షణ కరువు సహాయం అందించాలి**

**-ఈనెల 10న కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి**

పాలకుర్తి/తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య

తొర్రూర్ మండలం వెలికట్ట గ్రామంలో రాపాక శ్రీనివాస చారి అనే ఒక యువరైతు అప్పు తెచ్చి పంట వేయగా బోర్లు నీరు ఎండిపోయి వానలు పడక సుమారు 5 ఎకరాల వరి పంట ఎండిపోవడం జరిగింది తొర్రూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వారన్నారు రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావంతో కురిసిన అల్పవర్షాతం కారణంగా 31 జిల్లాల వ్యాప్తంగా 365కు పైగా మండలాలు తీవ్ర వర్షాభావం, కరువు బారిన పడి విలవిలలాడుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కరవు నివారణకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలనిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి మాట్లాడుతూ దాదాపు 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి, రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, తెలంగాణలో నెలకొన్న ఈ కరువు పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం



తక్షణమే స్పందించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కరువు కారణంగా దెబ్బతిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు సహాయ నిధి నుండి వెంటనే రూ. 20,000 కోట్ల ప్రత్యేక సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర విపత్తు నిర్వహణ బృందాలను వెంటనే తెలంగాణలోని కరువు ప్రభావిత జిల్లాలకు పంపి, పంట నష్టం, తాగునీటి కొరతపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపించాలన్నారు.ఎండిపోయిన వరి, పత్తి తదితర పంటలకు గాను ఎకరానికి కనీసం రూ. 30,000 చొప్పున రైతుల ఖాతాల్లోకి నేరుగా నష్టపరిహారం జమ చేయాలని, ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను 150 రోజులకు పెంచాలని, కరువు ప్రభావిత ప్రాంతాల్లోని రైతుల పంట రుణాలను రీ-షెడ్యూల్ చేయడంతో పాటు ఈ సంవత్సరానికి వడ్డీ మినహాయింపు ఇవ్వాలని, సాగునీటి పంపింగ్ కోసం ఉచిత విద్యుత్ సరఫరాకు అవసరమైన అదనపు గ్రిడ్ సహాయాన్ని కేంద్రం అందించాలని కోరారు.రాష్ట్రం పట్ల కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించడం తగదని,కరువు రాకాసి కోరల్లో చిక్కుకున్న తెలంగాణ రైతును కాపాడడం కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ బాధ్యత అని, వెంటనే స్పందించని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా రైతాంగం తరఫున భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమా బిక్షపతి, సిపిఐ తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సిపిఐ తోరూర్ మండల సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, సిపిఐ తొర్రూరు పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, భోగ ఈశ్వరయ్య, కోటగిరి కృష్ణమూర్తి, మంగళపల్లి మల్లయ్య, కాసాని వెంకన్న, చంద్రయ్య, పసుల యాకయ్య, దాసరి కృష్ణమూర్తి, ఏ ఐ వై ఎఫ్ నాయకులు బూరుగు వీరేష్, పేరబోయిన క్రాంతి కుమార్. ఇతరులు పాల్గొన్నారు.

# రేగొండ మండలంలో రూ.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవశీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 7

జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల పరిధిలో వివిధ గ్రామాల్లో సుమారు రూ.50 లక్షల విలువైన అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేయడంతో పాటు పలు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి (బి) గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి, దుంపిలపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం, మహిళా



సమాఖ్య భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే గుడేప్పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్న భీమిడి మహేందర్ రెడ్డి

**-పాఠశాల, దేవాలయ నిర్మాణాలకు సొంత నిధులతో ఆర్థిక సహాయం**

**-దీపావళి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు.**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ ఏడు.**

వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కటుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమిడి మహేందర్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు, జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని కోరారు. దీపాల వెలుగులు ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా భావిస్తూ భీమిడి మహేందర్ రెడ్డి తన సొంత నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల భవన నిర్మాణానికి, దేవాలయ నిర్మాణానికి సొంత నిధులు అందిస్తూ గ్రామ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్నారు. విద్యాభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల పిల్లలకు మంచి భవిష్యత్తు లభిస్తుందని, దేవాలయాల నిర్మాణం ద్వారా భక్తిభావం, ఆధ్యాత్మిక చింతన పెంపొందుతాయని పేర్కొన్నారు. పండుగలు కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఐకమత్యం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. వర్కటుపల్లి గ్రామంతో పాటు వలిగొండ మండల, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలందరికీ మరోసారి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు



తెలియజేశారు.

# జువ్వాడి నర్సింగరావుకు శుభాకాంక్షలు తెలిపిన

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**
**అడువాల జ్యోతిలక్ష్మణ్**

**జగిత్యాల, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాడి నర్సింగ రావు ప్రమాణ స్వీకార మహోత్సవం హైదరాబాద్‌లోని హకీంపేట జూపల్లి బాలమ్మ వెలమ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య హాజరయ్యారు. నూతనంగా వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జువ్వాడి నర్సింగ్ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో




వెలమ సామాజిక వర్గ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభించాలని ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి జగిత్యాల ఆర్టీఏ సభ్యులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్ రేపెల్లి హరికృష్ణ మీరే కాసిం అలీ మొయిజుద్దీన్ తదితర జగిత్యాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయానికి దిక్సూచి.. మెగా రైతు మేళా -- 2026

**-హకీంపేట్‌లో భారీ అగ్రో ఇండస్ట్రియల్ ఎక్స్‌పో..**

**షాబాద్ మండలం నుంచి 9 బస్సుల్లో రైతుల తరలింపు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)**

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా రైతు మేళా--2026కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్ గ్రామంలో ఈ అగ్రో ఇండస్ట్రియల్ ఎక్స్‌పో నిర్వహించనున్నారు. ఈ మెగా రైతు మేళాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ రైతు మేళాలో వ్యవసాయ రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, వ్యవసాయ యంత్రాలు, యాంత్రీకరణ, ఆధునిక సాగు పద్ధతులు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా నిపుణులతో సాంకేతిక సదస్సులు నిర్వహించి రైతులకు విలువైన అవగాహన కల్పించనున్నారు.

**షాబాద్ రైతుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

మెగా రైతు మేళాలో షాబాద్ మండల రైతుల



భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు మండల వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 9వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు షాబాద్ మండలం నుంచి రైతుల పర్యటన ప్రారంభం కానుంది. ఇందుకోసం మండలంలోని వివిధ గ్రామాలు, క్లస్టర్ల పరిధిలో మొత్తం 9 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.

**క్లస్టర్ల వారీగా బస్సుల కేటాయింపు**

షాబాద్ క్లస్టర్‌కు 3 బస్సులు, అంతారం--కక్కులూరు క్లస్టర్‌కు 2 బస్సులు, మన్మరి క్లస్టర్‌కు ఒక బస్సు, తాళ్లపల్లి క్లస్టర్‌కు ఒక బస్సు, మాచనపల్లి క్లస్టర్‌కు ఒక బస్సు, హైతాబాద్ క్లస్టర్‌కు ఒక బస్సు కేటాయించారు. మొత్తం తొమ్మిది బస్సుల ద్వారా ఆయా గ్రామాల రైతులను మెగా రైతు మేళాకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఆధునిక సాంకేతికతతో వ్యవసాయానికి కొత్త దిశ**

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులకు పరిచయం చేయడంతో పాటు నూతన సాగు విధానాలు, యంత్రాల వినియోగం, వ్యవసాయ అనుబంధ రంగాల్లోని అవకాశాలపై అవగాహన కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశం. ఈ ప్రదర్శనల ద్వారా రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొని తమ వ్యవసాయంలో ఆచరించేందుకు మంచి అవకాశం లభించనుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్దార్‌నగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ మండల సర్పంచులు, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లు, షాబాద్ ఎఫ్‌పీఓ సీఈఓ కందివనం చంద్రశేఖర్ రెడ్డి, రైతు సోదరులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర సాదర ఆహ్వానం పలికారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ధర్మసాగర్ విద్యార్థికి స్వర్ణ పతకం

**-జాతీయస్థాయి పోటీల్లో 400 మీటర్లు, 400 మీటర్ల రిలే విభాగాల్లో తెలంగాణ తరఫున ప్రభుదేవ్ ప్రాతినిధ్యం**

**ధర్మసాగర్, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సీఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థి గంగారపు ప్రభుదేవ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించాడు. ఖమ్మంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) రాష్ట్రస్థాయి పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ విజయంతో నవంబర్ 11న మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో 400 మీటర్లు, 400 మీటర్ల రిలే విభాగాల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాల




ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, అధ్యాపక బృందం ప్రభుదేవ్‌ను అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. జాతీయస్థాయి పోటీల్లో విజయం సాధించి కళాశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుదేవ్ తండ్రి గంగారపు శ్రీనివాస్, అధ్యాపకులు ప్రభాకర్, వెంకట్, గణేష్, సదానందం, రవళి, వేణు, చంద్రమౌళి తదితరులు పాల్గొని అభినందించారు.

## బుగ్గారం మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి**



**జగిత్యాల, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సగౌడ్ మాట్లాడుతూ బుగ్గారం మండల ప్రజల చిరకాల కోరిక అయిన బుగ్గారం అడ్డ రోడ్డు నుండి బుగ్గారాం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. విద్యార్థినుల భవిష్యత్తుకు ఎంతో అవసరమైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం శాశ్వత భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని అలాగే భక్తుల మనోభీష్టం అయిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహాయం అందించాలని మంత్రిని కోరినట్లు నర్సగౌడ్ వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని నర్సగౌడ్ తెలిపారు. బుగ్గారం మండల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కార్యకర్తల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క రాజయ్య తాడెపు లింగన్న దసర్తి పోసన్న కేలేటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ యుద్ధంలో మృతి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ ఉపాధి నిమిత్తం ఉక్రెయిన్ దేశానికి వెళ్లి అక్కడ చోటుచేసుకున్న యుద్ధంలో మృతి చెందారు. ఈ క్రమంలో నేడు ఆయన పార్థివ దేహం స్వగ్రామమైన హస్నాబాద్‌కు చేరుకోవడంతో మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి గ్రామానికి చేరుకుని సుదర్శన్ గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన వ్యక్తి యుద్ధంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని పేర్కొంటూ ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అజిలాపూర్ గ్రామంలో అసంపూర్తి గా ఉన్నగృహ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 2 గదులకు పూర్తిగా సరిపడా ఇటుక అందజేత

**కల్వకుర్తి నవంబర్ 7 తెలంగాణ పత్రిక**



కల్వకుర్తి నియోజకవర్గం, వెల్దండ మండలం, అజిలాపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవసరమైన 2 రెండు గదులకు పూర్తి గా సరిపడ ఇటుక అందజేశారు ం తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, లిఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో రేవల్లి లక్ష్మమ్మ భర్తచంద్రయ్య) ఇంటి నిర్మాణానికి సరిపడా ఇటుక అందజేయబడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు అండగా నిలుస్తూ, గృహ నిర్మాణం పూర్తయ్యేలా సహకరించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధగౌని రమేష్ గౌడ్ ,బీఆర్ఎస్ నాయకులు వరికుప్పల అడువయ్య, కాలే శ్రీశైలం, వడ్ల నరసింహ, గోరటి ఆంజనేయులు, రేవల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం



## కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్ పోటీలు



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 7.

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా,చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ తెలంగాణ,నిజామాబాద్ జిల్లా కలెక్టర్, బాన్సువాడ ఈఆర్ఓ,ఆర్డీఓ ఆదేశాల మేరకు ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు.విద్యార్థుల్లో ఓటు హక్కు, ఎన్నికల విధానంపై అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని కోటగిరి తహసిల్దార్ కాంబ్లె గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలలో 15 మంది,క్విజ్ పోటీల లో 35 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరి చారు.పోటీల అనంతరం కళాశాల అధ్యాపకులు విజేతలను ప్రకటించారు.వ్యాసరచన పోటీల నుండి ఇద్దరు,క్విజ్ పోటీల నుండి ఇద్దరు చొప్పున ప్రతిభ చూపిన విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేశారు.ఎంపికైన ఈ నలుగురు విద్యార్థులు తదుపరి నియోజకవర్గ స్థాయిలో జరగబోయే పోటీలలో పాల్గొంటారని తహసిల్దార్ గంగాధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు ప్రమోద్ అధ్యాపకుల బృందం కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



ముధోల్:07నవంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని విట్టోలి గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ సూచన మేరకు పశు సిబ్బంది, సర్పంచ్ కాలేవార్ రుచిత-దిగంబర్ చేతుల మీదుగా మూగజీవాలకు వ్యాధినిరోధక టీకాలను శనివారం వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ఉన్న మేకలు ఆవులు గేదెలకు రైతులు వీధిగా గ్రామపంచాయతీ కార్యాలయంలో వచ్చి టీకాలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. రైతులు నిర్లక్ష్యం చేయకుండా వేసుకోవాలని సూచించారు. టీకాల వల్ల పశువులు పాల ఉత్పత్తి, ఆకలి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారుద.

## వెలుగుల పండుగకు వేళయె .. సందడిగా మార్కెట్లు



తానూర్:07నవంబర్(తెలంగాణ పత్రిక)

వెలుగుల పండుగకు దీపావళికి వేళయ్యింది. విజయానికి ప్రతికగా నిలిచే ఈ వేడుకనే నేడు(ఆదివారం) ఆనందోత్సవాల నడుమ జరుపుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది. లక్ష్మీ పూజలు, కేదారేశ్వర వ్రతలు ,ఆచరించేందుకు ఇండ్లు, వ్యాపార సముదాయాలను రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో ,అందంగా అలంకరించారు. కాగా పండుగ నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలోని మార్కెట్లులో సందడిగా కనిపించింది. బట్టలు, పూజ సామాగ్రి, పూలు, పండ్లు, స్వీట్లు ,పటాకులు వంటివి కొనుగోళ్లతో వ్యాపార సముదాయాలు భక్తజనం తో కళకళలాడాయి. పండుగ వేళ ప్రతి ఇంటా దీపాల వెలుగులు విరజిమ్మాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

**చుక్కాపూర్ గ్రామంలో ఘనంగా యాదవుల సదర్ వేడుకలలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆమనగల్ కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న**

కల్వకుర్తి నవంబర్ 7 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం, చుక్కాపూర్ గ్రామంలో యాదవుల ఆధ్వర్యంలో సదర్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రముఖ సంఘ సేవకులు, ఆమనగల్ కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, గ్రామస్తులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని సదర్ వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమాలు గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# వింధ్య వ్యాలీలో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు

కరీంనగర్ నవంబర్ 7 తెలంగాణ పత్రిక

జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ విద్య వ్యాలీ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తుగా దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి చిత్రపటానికి పాఠశాల చైర్పర్సన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు పూలమాలవేసి సంబరాలను ప్రారంభించారు. దీపావళి మనకు ఐక్యతను, ప్రేమను, సోదర భావం, మానవతా విలువలను చాటిచెబుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పర్యావరణహిత దీపావళిని జరుపుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా అధ్యాపక బృందం బాణాసంచా వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పాఠశాల చిన్నారులు దీపం ప్రమిదలను వివిధ రంగులతో తీర్చిదిద్ది అందంగా తయారుచేసి తల్లిదండ్రులకు అమ్మారు. వచ్చిన పైసలతో విద్యార్థులు పాఠశాల ఆయాలు, తదితరులకు దీపావళి కానుకలను కొనిచ్చారు. చిన్నారులు ఆనందోత్సవాల మధ్య బాణాసంచాను కాల్చారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఎం డీ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, వైస్ ప్రిన్సిపాల్ అమల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న పాత నేరస్థులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

-రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు..
ప్రస్తుత కార్యకలాపాలపై ఆరా.
-జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా
నిరంతర ఆకస్మిక తనిఖీలు.
-తరచూ నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు
-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 07:

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న పాత నేరస్థులపై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి వేళల్లో పాత నేరస్థుల వద్దకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో భాగంగా పాత నేరస్థులు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, ఏం చేస్తున్నారు, వారి ప్రస్తుత కార్యకలాపాలు ఏమిటి, ఎవరితో సంబంధాలు కలిగి ఉన్నారు అనే విషయాలపై పోలీసులు ఆరా తీసి,తిరిగి నేరాలకు పాల్పడకుండా ముందస్తు చర్యలలో భాగంగా కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..
జిల్లాలో గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా తిరిగి నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్, ఆకస్మిక తనిఖీలు చేపడుతూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.






## భూమిని కాపాడితేనే వ్యవసాయానికి భవిష్యత్తు

-మన్‌మర్రిలో ఖేత్ బచావో అభియాన్ నిర్వహణ..
భూసార పరీక్షలు, సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు దిశానిర్దేశం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (తెలంగాణ పత్రిక)

వ్యవసాయానికి భూమే ప్రధాన ఆధారమని, నేల సారాన్ని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యతగా గుర్తించాలని షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర పేర్కొన్నారు. రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగాన్ని తగ్గించి, భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో షాబాద్ మండలం మన్‌మర్రి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరిరక్షణ, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధానాలు, భూసార ఆరోగ్య కార్డుల ప్రాధాన్యత, సేంద్రియ ఎరువుల వినియోగం, పంట అవశేషాల నిర్వహణ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి పొదుపు, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ సాగు విధానాలను మార్చుకోవాలని సూచించారు.

వరి సాగుకు ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు

ఎల్‌నినో నేపథ్యంలో ఈ యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరికి బదులుగా పప్పు ధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. భూసార పరీక్షలు చేయించుకోకుండా ఇష్టానుసారంగా ఎరువులు వినియోగించవద్దని, వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన మోతాదుల్లోనే రసాయన ఎరువులు, పురుగుమందులు ఉపయోగించాలని తెలిపారు.

పంట అవశేషాల దహనం వద్దు.. సేంద్రియ కర్బనాన్ని పెంచాలి

పంట కోతల అనంతరం మిగిలే అవశేషాలను పొలాల్లో కాల్చడం వల్ల నేల ఆరోగ్యానికి నష్టం కలుగుతుందని, వాటిని తగిన పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా భూమిలో సేంద్రియ కర్బన శాతాన్ని పెంచుకోవచ్చని వివరించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ ప్రకృతి వ్యవసాయం, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ విధానాల ద్వారా సాగు పెట్టుబడులను తగ్గించుకోవడంతో పాటు భూసారాన్ని కాపాడుకుంటూ దీర్ఘకాలికంగా మెరుగైన దిగుబడులు పొందవచ్చని పేర్కొన్నారు.

రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన

రైతులకు శాస్త్రీయ వ్యవసాయ విధానాలను చేరువ చేయడం, నేల ఆరోగ్య పరిరక్షణపై చైతన్యం కల్పించడం, పర్యావరణానికి అనుకూలమైన సాగు పద్ధతులను ప్రోత్సహించడమే ఖేత్ బచావో అభియాన్ లక్ష్యమని అధికారులు తెలిపారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలంటే ఇప్పటి నుంచే నేల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి రైతు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాలాపేట బందయ్య, ఉపసర్పంచ్ బేగరి శంకరయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, రైతులు సురేష్ గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నవ్వత్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, శంకరయ్య, నర్సింహులు గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు!

తెలంగాణ పత్రిక/దమ్మపేట/నవంబర్ 7

దీపావళి వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి బాణాసంచా వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలిద దమ్మపేట మండల ప్రజలకు, వ్యాపారులకు తహశీల్దార్ మద్దినేని మురళి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో, సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బాణాసంచా వ్యాపారులకు ఆయన కీలక హెచ్చరిక జారీ చేశారు. సంబంధిత అధికారుల అనుమతి, చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా బాణాసంచా నిల్వ చేయడం, విక్రయించడం, అలాగే ఇళ్లలో అక్రమంగా మందుగుండు సామగ్రిని నిల్వ ఉంచడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా బాణాసంచా నిల్వ చేసినా, విక్రయించినా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణాసంచా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చిన్నపాటి ప్రమాదం సైతం పెను విపత్తుకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రజలు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అక్రమ బాణాసంచా నిల్వలు లేదా అనుమతులు లేని విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, దీపావళి వేడుకలు ప్రశాంతంగా, ప్రమాద రహితంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహశీల్దార్ మద్దినేని మురళి విజ్ఞప్తి చేశారు. ఇట్లు, మద్దినేని మురళి డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) తహశీల్దార్, దమ్మపేట మండలం.







## కడియం శ్రీహరి, కడియం కావ్యలకు ఘన స్వాగతం

వేలేరు, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):

అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్యలను వేలేరు మండల ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి, సర్పంచులు బత్తుల శ్రీనివాస్, మాలోతు రాజు, మాలోతు అరుణ నాగరాజు, వేలేరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల పరిధిలో పలు గ్రామాలలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం**

**-సమాఖ్య ఆధ్వర్యంలో కేంద్రాల ఏర్పాటు**



యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సంగం గ్రామంలో ఐకేపీ కేంద్రం--1, సంగం ఐకేపీ కేంద్రం--2, వర్కుడుపల్లి, గోకారం, జా లుకాలువ, గొల్లపల్లి, భూర్లగడ్డ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సంబంధిత గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో, ఏపీఎం సమక్షంలో, సీసీ సిబ్బంది పర్యవేక్షణలో ఈ కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఐకే పి సెంటర్లో ఒకటిలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ తాడూరు లలిత లింగస్వామి రైతులు కీసరి రామ్ రెడ్డి కాసుల కృష్ణ కందుల తానేష అధ్యక్షులు భార్గవి నీరజ సరిత శ్రీరామ్ అన్నపూర్ణ ఐకెపి సెంటరు టు లో పాల్గొన్న అధ్యక్షులు ధనలక్ష్మి రేఖ లింగమ్మ శ్రీలత వర్కుడుపల్లి ఐకెపి సెంటర్ లో పాల్గొన్న సర్పంచ్ సోలిపురం రమణమ్మ జనార్దన్ రెడ్డి అధ్యక్షులు వసుమతి భాను రేఖ ఉప్పలమ్మ నిర్మల మన్నెమ్మ ముత్యాలు వనజ సులోచన పార్వతమ్మ గోకారం ఐకెపి సెంటర్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నూతి ఇందిరా రమేష్ అధ్యక్షులు చెరుకు తిరుపతమ్మ వసంత వైష్ణవి ఇందిరా అశ్విని రమ్య పద్మ కవిత జాలు కాలువ ఐ కే పి సెంటర్లో పాల్గొన్న సర్పంచ్ మద్దాల మంజుల సందీప్ అధ్యక్షులు మార్కెట్ సిబ్బంది బోర్ల గడ్డ ఐకెపి సెంటర్లో గ్రామ సర్పంచ్ చిన్నంశెట్టి రాణి మధు అధ్యక్షులు పార్వతమ్మ ఝాన్సీ రమాదేవి మచ్చ రాణి సంధ్యారాణి అంజలి రమణారెడ్డి రైతులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గద్వాల పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

**(తెలంగాణ పత్రిక)07/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**



వెంకట్ రెడ్డిపై చర్యలు తీసుకొని బదిలీ చేయాలి -- విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్ఏ గద్వాల పీజీ సెంటర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. కళాశాల అభివృద్ధి, విద్యార్థుల అడ్మిషన్ల పెంపు, నాణ్యమైన విద్యాబోధనపై ప్రిన్సిపాల్ తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ సమయపాలన పాటించడం లేదని, ఇష్టానుసారంగా కళాశాలకు వచ్చి వెళ్తున్నారని ఆరోపించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నప్పటికీ, అడ్మిషన్ల పెంపునకు ఎలాంటి ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. కళాశాలలోని వివిధ కోర్సుల్లో సీట్లకు అనుగుణంగా విద్యార్థుల చేరికలు లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు విభాగంలో 120 సీట్లకు 40 మంది, ఇంగ్లీష్లో 120 సీట్లకు 29 మంది, కంప్యూటర్ సైన్స్లో 80 సీట్లకు 12 మంది, ఎంకామ్లో 120 సీట్లకు 57 మంది, ఎంబీఏలో 120 సీట్లకు 70 మంది మాత్రమే చేరినట్లు తెలిపారు. అంతేకాకుండా, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని, అర్హత లేని వారితో పాఠాలు బోధిస్తున్నారని ఆరోపించారు. కింది స్థాయి ఉద్యోగుల పట్ల ప్రిన్సిపాల్ అహంకారపూరితంగా వ్యవహరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, విద్యార్థుల పట్ల కూడా బెదిరింపు ధోరణి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. గద్వాల పీజీ సెంటర్ అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విశ్వవిద్యాలయ అధికారులు తక్షణమే స్పందించాలని, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి నుంచి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భరత్, ప్రవీణ్, పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు హరీష్, విద్యార్థి సంఘాల నాయకులు సురేందర్, రామాంజనేయులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం.. ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే ధ్యేయం**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-సిద్ధాపూర్లో డంపింగ్ యార్డు ఉండదు.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మంత్రి పర్యటన**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (తెలంగాణ పత్రిక)**





రాష్ట్రంలో పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా,షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నందిగామ మండలంలో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సమీకృత పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని, రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్కు రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు, అనుమతుల సాధనలో ఆయన చూపుతున్న పట్టుదల అభినందనీయమని ప్రశంసించారు.

**సిద్ధాపూర్ ప్రజలకు మంత్రి భరోసా**

సిద్ధాపూర్లో డంపింగ్ యార్డు ఏర్పాటు అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టత ఇచ్చారు. స్థానిక ప్రజల అభ్యంతరాలు, జేఏసీ నాయకులు పిసపాక ప్రభాకర్, అంబటి ప్రభాకర్, శేఖర్ రెడ్డి తదితరులు వివరించిన సమస్యలను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి, తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొంటూ, సిద్ధాపూర్లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమని స్పష్టమైన హామీ ఇచ్చారు. మంత్రి ప్రకటనతో డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న స్థానిక ప్రజలకు ఊరట లభించింది. ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషిపై స్థానికంగా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# కొడిచర్లలో బ్యాగరి రమేష్ కుటుంబానికి అండగా నిలిచిన మోరేల్ శ్రీనివాస్

**-ఇంటి యజమాని మరణించడంతో నిలిచిపోయిన ఇంటి నిర్మాణానికి భరోసా ఇచ్చిన శ్రీనివాస్లి**

**పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 7.**





పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామానికి చెందిన బ్యాగరి రమేష్ ఇటీవల మృతి చెందారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రమేష్ మరణంతో ఆ కుటుంబం ఒక్కసారిగా వీధిన పడింది. పుట్టెడు దుఃఖంలో, ఆర్థికంగా ఏం చేయాలో పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మోరల్ శ్రీనివాస్ వెంటనే స్పందించారు. గురువారం సాయంత్రం ఆయన స్వయంగా రమేష్ నివాసానికి చేరుకుని, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

**మాటల్లో ఓదార్పు కాదు.. చేతల్లో సాయం:**

సాధారణంగా ఎవరైనా ఆపద వస్తే పరామర్శించి వెళ్ళిపోతుంటారు. కానీ మోరల్ శ్రీనివాస్ శైలి విభిన్నమైనది. ఆయన కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఆ కుటుంబానికి శాశ్వత ప్రయోజనం చేకూరాలనే సంకల్పంతో అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. రమేష్ కుటుంబానికి సొంత ఇల్లు లేని విషయాన్ని, ఇల్లు కట్టుకోవడానికి వారు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించిన శ్రీనివాస్, ఆ ఇంటి నిర్మాణానికి అయ్యే ఇటుకలు, సిమెంట్ మొత్తాన్ని పూర్తిగా తన సొంత ఖర్చులతో తానే అందిస్తానని ప్రకటించారు. ఒక కుటుంబానికి తలదాచుకోవడానికి నీడను కల్పించేందుకు ఇంత పెద్ద ఎత్తున నిర్మాణ సామగ్రిని ఉచితంగా అందించేందుకు ముందుకు రావడం ఆయనలోని నిఖార్సయిన సేవకుడిని, మానవతావాదిని మనకు పరిచయం చేస్తోంది.

**గ్రామస్తుల హర్షాతిరేకాలు - స్ఫూర్తిదాయక నాయకత్వం:**

శ్రీనివాస్ తీసుకున్న ఈ మహోన్నత నిర్ణయంపై కొడిచర్ల గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "కష్ట కాలంలో దేవుడిలా వచ్చి మాకు అండగా నిలిచారు" అంటూ బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తినిస్తాయని, ధనిక-పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తోటివారికి సహాయం చేయాలనే భావనను పెంపొందిస్తాయని స్థానికులు కొనియాడారు. సమాజ సేవలోనే సంతోషాన్ని వెతుక్కుంటూ, నిరుపేదల పెన్నిధిగా మారిన మోరల్ శ్రీనివాస్ చేసిన ఈ సేవ నిజంగా అభినందనీయం. వారి కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

**-లబ్ధిదారులతో పండుగ సంబరాలు చేసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్ 7**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు దీపాలు వెలిగించి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు దీపావళి శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇల్లు పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపే సంక్షేమ పథకమని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఇందిరమ్మ ఇంట్లో ఆనందం, సంతోషం, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సంబంధిత అధికారులు, మండల పార్టీ నాయకులు ,మాజీ ప్రజాప్రతినిధులు ,స్థానిక ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బంగ్లాపల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి

**-దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్ 7**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండలం, బంగ్లాపల్లి గ్రామ సర్పంచ్ కటం గురి రవీందర్ రెడ్డి శనివారం రోజున హైదరా బాద్లో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనం గా సత్కరించారు. దీపావళి పండుగ శుభాకాం క్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు విష్ణు రెడ్డి పాల్గొన్నారు.

# నేడు ఇందిరమ్మ ఇళ్లలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)**

ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి కార్యక్రమాల్లో భాగంగా, లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ వెలుగులు నింపేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి బాణాసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకుంటారు. ఉదయం 8:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లో, 9:30 గంటలకు నేలకొండపల్లి మండలం కోరట్లగూ డెంలో, 10:30 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో జరిగే కార్యక్రమాలకు మంత్రి హాజరవుతారు. మూడు మండలాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మమేకమై వారి ఇళ్లలో దీపావళి సంబరాలను పంచుకోనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అన్నభీమోజు లలితాంబ పార్థివ దేహానికి నివాళి భాస్కర్ రావు

**మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 7:(తెలంగాణ పత్రిక):-**




మిర్యాలగూడ మండలం తుంగపాహాడ్ గ్రామానికి చెందిన అన్నభీ మోజు లలితాంబ 86 సంవత్సరాలు వృద్ధాప్యంలో ఈరోజు ఉదయాన్నే తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తుంగపహాడ్ కు చేరుకొని లలితాంబ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి లలితాంబ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, గడగోజు శేఖర్, తుమ్మల ఫణికుమార్, సిరసనగండ్ల ఈశ్వర చారి, బత్తుల లక్ష్మయ్య, మండల శ్రీనివాస్, కొలమగుండ్ల రమేష్, మచ్చ గోవర్ధన్, మహేశ్వరం శ్రీనివాసు, యానక అనిల్ గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

## రబీంద్ర పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



ముధోల్:07నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని శనివారం ముందస్తుగా దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు దీపాలంకరణలో కూర్చోవడంతో పలువురు ఆకట్టుకుంది. తరగతి గదుల్లో దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ అసం వార్ సాయినాథ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయా నికి దీపావళి ప్రతీక అని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించని విధంగా, టపాసులకు దూరంగా ఉంటూ సురక్షితంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. వేడుకలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచంపల్లి మోడల్ స్కూల్ స్టూడెంట్ మనితేజ కబడ్డీ క్రీడల్లో రాష్ట్ర స్థాయి ఎంపిక

కరీంనగర్ నవంబర్ 7 తెలంగాణ పత్రిక



నవంబర్ 3 న కరీంనగర్ టౌన్ లో బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో లో సబ్ జూనియర్ బాలురు విభాగ ంలో కబడ్డీ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన మణి తేజ.. ఇట్టి విద్యా ర్థిని స్కూల్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ మేడం మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుమన్ సార్ మరియు ఉపాధ్యాయులు మరియు ఫిజికల్ డైరెక్టర్ విష్ణువర్ధన్ స్టూడెంట్ నీ అభినందించారు.


## జల్లాపల్లి అభాది అంగన్వాడి కేంద్రం తనిఖీ

-సూపర్వైజర్ కొమరవ్వ



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 7.

పోతంగల్ మండలంలోని జల్లాపల్లి అభాది అంగన్వాడీ కేంద్రాన్ని సూపర్వైజర్ కొమరవ్వ ఆకస్మితంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని పలు రిజిస్టర్ లను పరిశీలించారు . ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లా డుతూ... ప్రతినిత్యం పిల్లల హాజరు శాతం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పై పిల్లల తల్లులను అవగాహన కల్పించాలని ఆదేశించారు. పిల్లలకు ఎదుగుదలకు సరిపడే ఆహార పదార్థాలను వాడే విధంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రం చుట్టూ పక్కల ప్రదేశాలను కేంద్రంలోని ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కొమరవ్వ అంగన్వాడి టీచర్ సిహెచ్ జయ పిల్లల తల్లులు చిన్నారులు తదితరులు ఉన్నారు.



# భార్యను హత్య చేసి గోదావరి నదిలో మృతదేహాన్ని పడవేసిన భర్త

-పోలీసుల గాలింపు చర్యల్లో మృతదేహం గుర్తింపు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 7

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళ అదృశ్యం కేసులో పోలీసులు కీలక విషయాలను వెలికితీశారు. 06.11.2026 శుక్రవారం న గుండారపు స్వరూప తన సోదరి భవాని కనిపించడం లేదని ఫిర్యాదు చేయడంతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 205/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా భవాని భర్త బోడా నరేందర్ (30), ఏఆర్‌పీసీ-623, గోలియాతండా, టేకులపల్లి మండలం, పోలీసుల విచారణలో తన భార్యను హత్య చేసినట్లు వెల్లడించాడు.విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, తేదీ 03.11.2026 రాత్రి సుమారు 8 గంటల సమయంలో తన అద్దె ఇంటిలో భార్య భవానిని చేతులతో నులిమి, చున్నీతో గొంతు బిగించి హత్య



చేసినట్లు నిందితుడు తెలిపాడు. అనంతరం మృతదేహాన్ని తెల్లని సంచిలో ఉంచి తన స్వగ్రామమైన గోలియాతండాకు తీసుకెళ్లి, తన తండ్రి హరిలాల్ సహాయంతో వ్యవసాయ పొలంలో దాచిపెట్టినట్లు వెల్లడించాడు. ఆ తర్వాత తేదీ 04.11.2026 రాత్రి సుమారు 11 గంటల సమయంలో తన తండ్రి సహాయంతో మృతదేహాన్ని మోటార్ సైకిల్‌పై భద్రాచలం గోదావరి బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి నదిలో పడవేసినట్లు విచారణలో తెలిపాడు. నేరానికి సంబంధించిన సాక్ష్యాలను మాయం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యకు పాల్పడినట్లు వెల్లడైంది.నిందితుడు తెలిపిన వివరాల ఆధారంగా పోలీసులు పంచుల సమక్షంలో గోదావరి నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి భవాని మృతదేహాన్ని గుర్తించారు. ఈ కేసులో నిందితుడు బోడా నరేందర్‌ను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెలికితీసేందుకు తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. నేరంలో ప్రమేయం ఉన్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, చుంచుపల్లి సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, త్రీ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, వన్ టౌన్ సీఐ జితేందర్, అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ విజయ్ సింహారెడ్డి, త్రీ టౌన్ ఎస్ఐ రమేష్‌తో, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# దీపావళి దీపాల్లో ఏ నూ నె శుభకరం

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి , నవంబర్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




జ్ఞానికి చిహ్నం గా,ఐశ్వర్యానికి సంకేతంగా, సంపద ఆనందా లకు ప్రతీక అయిన దీపాన్ని ఆరాధిస్తూ చేసే పర్వదినమైన దీపావళి రోజున లక్ష్మీ దేవిని మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో పూజిస్తారు.దీప అంటే దీపం అని, ఆవళి అంటే వరుస... దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. దీపావళి రోజున ఏ ఇంటి యందు దీపాలుసమృద్ధి గా వెలుగుతాయో ఆ ఇంట మహాలక్ష్మీ ప్రవేశిస్తుందనిశాస్త్రం చెబుతోంది.అటువంటి పుణ్య దిన సాయంసంధ్య కాలమం దు లక్ష్మీ స్వరూపమైన తులసీ కోట ముందు మహిళలు దీపా లు వెలిగిస్తారు. ఈ దీపంలో దేవతలున్నారు,వేదాలుఉన్నా యి, శాంతి ఉంది, కాంతి వుం ది. అయితే దీపాన్ని నేరుగా అగ్గి పుల్లతోవెలిగించకూడదు. మరొక దీపం ద్వారా ప్రత్యేకం గా ముందుగా వెలిగించి పెట్టు కున్న దీపం నుంచి దీపారాధన చేయాలి. దీపారాధన కుంది లో 5 వత్తులు వేసి గృహిణి తానే స్వయంగా వెలిగించాలి. మొదటి వత్తి భర్త, సంతానం సంక్షేమం కోసమని, రెండో వత్తి అత్త మామల క్షేమానికి, మూ డోదిఅన్నదమ్ములు,అక్కచెల్లెళ్ళ క్షేమానికి, నాల్గవదిగౌరవం, ధర్మవృద్ధిలకూ, అయిదోది వంశాభివృద్ధికి అని చెప్తారు. ఏ నూనెతో దీపారాధన చేయా లన్నఅను మానంఅందరిలోనూ కలుగుతుంది.ఓపక్కఆవు నేతితో, మరో పక్క నువ్వుల నూనెతో దీపారాధన చేయడం శ్రేష్ఠం.ఆవు నెయ్యిలో సూర్య శక్తి నిండి వుంటుంది. దీనివల్ల ఆరోగ్య, ఐశ్వర్య, సుఖ సంతో షాలు ప్రాప్తిస్తాయి.ఆవునెయ్యి లో నువ్వుల నూనె, వేపనూనె కలిపి దీపారాధన చేస్తే విశేష ఫలితాలు కలుగుతాయి. వే ప నూనె రెండు చుక్కలు,ఆవు నెయ్యి కలిపి పరమ శివుని ముందు వెలిగిస్తే విజయం ప్రాప్తిస్తుంది. అర్ధనారీశ్వరునికి కొబ్బరి నూనెతో దీపారాధన చేయడం వల్ల అనోన్య దాంప త్యజీవితంసిద్ధిస్తుంది.విఘ్నేశ్వరుని పూజలో కొబ్బరినూనె ఉపయోగిస్తే మంచిది. నూవ్వు ల నూనె సకల దేవతలు ఇష్ట పడతారు. దుష్టలితాలు దూరం చేసి సకలశుభాలూ ఇవ్వగలదు. నువ్వుల నూనె విష్ణాంశమూర్తులకు అత్యంత ప్రీతికరం. అయితే వేరుశెనగ నూనెను దీపారాధనకు వాడరాదు.

# ఓటరు జాబితాలో పేరు నమోదుకు మరో అవకాశం

-ఈ నెల 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించవచ్చు

-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి


-ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 07:

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ -2026 ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఐడీఓసీ నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన



ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు మరోసారి తమ ఫారాలను సమర్పించేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ నెల 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించవచ్చని తెలిపారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.



జాబితాలను ప్రదర్శించాలి

గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఏ ఎస్ డి ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాల రూపంలో ప్రదర్శించాలని ఆదేశించారు. జాబితాలో చేర్చకపోవడానికి గల కారణాలను కూడా స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు.అలాగే ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పోలింగ్ కేంద్రాల వారీగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో తహసీల్దార్లు మహేష్, జయంత్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.


## లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లెజెండ్స్ ఇన్స్టాలేషన్ చేసిన డిస్టిక్ గవర్నర్ బద్రేశం

కరీంనగర్ జిల్లానవంబర్ 7 (తెలంగాణ పత్రికా ప్రతినిధి)

సమాజ సేవయే పరమావధిగా ముందుకు సాగుతున్న మన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, 'లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లెజెండ్స్' ప్రారంభోత్సవ వేడుక ఇంత వైభవంగా జరగడానికి కారణమైన ప్రతి ఒక్కరికీ మా క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

కృతజ్ఞతలు:

ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి, కొత్త క్లబ్‌కు చార్టర్ ప్రెజెంటేషన్ అందజేసి, తమ అమూల్యమైన సందేశాన్ని అందించిన మన డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మోర బద్రేశం (Lion Mora Badresham pmjf) గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ వేడుకకు ఇన్‌స్టాలే షన్ ఆఫీసర్‌గా వ్యవహరించి, నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించిన పీడీజీ లయన్ చిదుర సురేష్ (Lion Chidura Suresh pmjf - PDG) గారికి మరియు ఇండక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించిన లయన్



హన్మంట్ల రాజిరెడ్డి (Lion Hanmandla Rajireddy pmjf) గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి విచ్చేసిన విశి ష్ట అతిథులు ఐపీడీజీ లయన్ సింహరాజుల కోదం డరామ్ (Lion Simharajula Kodandaram pmjf) గారికి, మా ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన రీజియన్ చైర్‌పర్సన్ లయన్ జక్కు భూమే ష్, జోన్ చైర్‌పర్సన్ లయన్ మాధమ్ శెట్టి మల్లికార్జున్ మరియు లయన్ వావిలాల రాజేందర్ గారికి ధన్య వాదాలు. నేడు నూతన బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు లయన్ సిలివేరి శ్రీనివాస్ గారికి, కార్యదర్శి లయన్ దీకొండ తిరుపతి గారికి, కోశాధికారి లయన్ దుర్గం అంజన్ కుమార్ మరియు లయన్ గ్రూప్ డైరెక్టర్స్ గారికి మరియు నూతన సభ్యులందరికీ అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు. ఈ కార్యక్ర మం ఇంత అద్భుతంగా జరగడానికి అహర్నిశలు శ్రమించిన లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం సభ్యులకు, ప్రోగ్రామ్ చైర్‌పర్సన్స్ లయన్ గోలి రాము, లయన్ బండారి మారుతి రాజ్, లయన్ రాజ్‌పురోహిత్ రామ్‌సింగ్ గారికి మరియు వేదికను అందించిన ూనూ బాంక్వెట్ హాల్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు.చివరగా, తమ సమయాన్ని కేటాయించి ఇక్కడికి విచ్చేసి, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన లయన్ మిత్రులకు, సోదరీమణులకు మరియు మీడియా మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు

# మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" సంబరాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్







**-శ్రీనగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపాలు వెలిగించి, టపాసులు కాల్చిన కలెక్టర్.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 7**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" సంబరాల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన వసంత, ఉపేంద్ర, లీలావతి ఇళ్లలో నిర్వహించిన దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం వారితో కలిసి దీపాలు వెలిగించి, టపాసులు కాల్చి దీపావళి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. లబ్ధిదారులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకుంటూ వారి సంతోషంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందం నింపాలని, ప్రతి ఇంటా వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షించారు. పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే సమయంలో ప్రతి ఒక్కరూ భద్రతా జాగ్రత్తలు పాటించాలని, టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా, ఆనందంగా దీపావళి పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. సొంతింటిని నిర్మించుకోవడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో గొప్ప కల అని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఆ కల నెరవేరుతుండటం సంతోషకరమని తెలిపారు. సొంత ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి పండుగలు జరుపుకోవడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సవేరాం, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ని

**-6 ఆధ్వర్యంలో ఘనంగా రంగోలి దీపోత్సవం-2026**

**కామారెడ్డి, నవంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)**



ఆరోగ్యం ఐశ్వర్యం, ధర్మం, దాన గుణం, కుటుంబ సంబంధాలు ఈ పండగ ద్వారా నేర్చుకోవాలి. బిక్కూర్ సర్పంచ్ బి.రేఖ సుదర్శన్, జంగంపల్లి సర్పంచ్ శ్రీవాణి వాసు యాదవ్ రేపటి భవిష్యత్తుకు విశ్వవిద్యాలయ విద్యార్థులు ఆదర్శం. డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ గ్రామాల అభివృద్ధికి, దేశ సంస్కృతి కాపాడడంలో ఎన్ఎస్ఎస్ కీలకపాత్ర. డాక్టర్ ఎస్ ఎన్ గుప్తా. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సాంప్రదాయ దుస్తులు, ప్రకృతి సిద్ధమైన అలంకరణలతో విద్యార్థుల సందడి పర్యావరణ పరిరక్షణపై అవగాహన తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం (భిక్కనూరు)లో జాతీయ సేవా పథకం యూనిట్--6 ఆధ్వర్యంలో రంగోలి మరియు దీపోత్సవం--2026 కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, ఆకులు, పూలు, మట్టి ప్రమిదలతో ప్రాంగణాన్ని అందంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. సర్పంచుల ముఖ్య అతిథులుగా హాజరు రంగోలి పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్, జంగంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీవాణి వాసు యాదవ్ హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన రంగోలి ముగ్గులను పరిశీలించి, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను అందజేశారు. విద్యార్థులు రూపొందించిన రంగోలీలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడంతో పాటు పండుగ విశిష్టతను చాటిచెప్పాయని వారు ప్రశంసించారు.

**పర్యావరణ పరిరక్షణే ప్రధాన ఇతివృత్తం సామాజిక బాధ్యతను చాటిన విద్యార్థులు**

ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై రంగోలి పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళల పాత్ర దేశ నిర్మాణంలో, కుటుంబ వ్యవస్థలో ఎంత కీలకమో తెలియజేసే అంశాలతో పాటు, సేవ్ వాటర్ -- నీటిని కాపాడండి. సేవ్ నేచర్ ప్రకృతిని పరిరక్షించండి. రీసైకిల్ అండ్ రీయూజ్ పునర్వినియోగాన్ని ప్రోత్సహించండి. గ్రీన్ దీపావళి పర్యావరణహిత దీపావళిని జరుపుకోండి. సేవ్ ఎనర్జీ -- విద్యుత్ను ఆదా చేయండి. వంటి సామాజిక, పర్యావరణ అంశాలను రంగోలీల ద్వారా విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. గ్రామాభివృద్ధిలో విశ్వవిద్యాలయ విద్యార్థులు భాగస్వాములు కావాలి -- సర్పంచులు ఈ సందర్భంగా ముఖ్య అతిథులైన సర్పంచులు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలో ఇలాంటి సాంస్కృతిక, సామాజిక చైతన్య కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములై తమ సేవలను అందించాలని విజ్ఞప్తి చేశారు. సంస్కృతి, సంప్రదాయాలతో పాటు సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యం -- డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా ఈ సందర్భంగా చీఫ్ యూనిట్--6 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం విద్యా బోధన మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక విలువలు, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం కూడా విశ్వవిద్యాలయ బాధ్యత అని పేర్కొన్నారు. దీపావళి పండుగకు శ్రీరాముని అయోధ్య రాక, పట్టాభిషేకంతో ముడిపడిన సంప్రదాయ ప్రాధాన్యత ఉందని వివరించారు. ధనత్రయోదశి, నరక చతుర్దశి, దీపావళి, బలి పాడ్యమి, భగినీ హస్త భోజనం వంటి ఐదు రోజుల పండుగకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సామాజిక విశిష్టత ఉందన్నారు. రైతులు తమ పంటల ద్వారా, వ్యాపారస్తులు తమ వ్యాపార కార్యకలాపాల ద్వారా నూతన ఆర్థిక సంవత్సరానికి శ్రీకారం చుడతారని, కుటుంబాలు తమ ఆర్థిక ప్రణాళికలను రూపొందించుకుంటాయని తెలిపారు. ఒక దీపం మరో దీపాన్ని వెలిగించి తన వెలుగును ఇతరులకు పంచినట్లే, విద్యార్థులు కూడా తమ జ్ఞానాన్ని, ప్రతిభను సమాజానికి పంచుతూ సమాజ అభివృద్ధికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రకృతిని ఆరాధిస్తూ స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలి -- ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్ దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో దీపావళి వేడుకలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పండుగ యొక్క సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను తెలియజేయడం సంతోషకరమని అన్నారు. ప్రకృతిని ఆరాధించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, పండుగలను ప్రకృతికి అనుకూలంగా నిర్వహించుకోవాలని సూచించారు. స్వదేశీ వస్తువులను వినియోగించడం ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు.

**ఐదు రోజుల దీపావళి -- ఐదు జీవన విలువలకు ప్రతీక**

ఈ సందర్భంగా దీపావళి పండుగలోని ఐదు రోజుల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ధన త్రయోదశి ఆరోగ్యం, ఐశ్వర్యానికి నరక చతుర్దశి చెడుపై మంచి విజయానికి; దీపావళి జ్ఞానజ్యోతికి; బలి పాడ్యమి దానధర్మాలకు; భగినీ హస్త భోజనం సోదరసోదరీ అనుబంధాలకు ప్రతీకలుగా నిలుస్తాయని తెలియజేశారు. ఈ ఐదు రోజుల పండుగ మనిషి జీవితంలో ఆరోగ్యం, ఐశ్వర్యం, ధర్మం, దానగుణం, కుటుంబ ప్రేమ వంటి విలువలను పెంపొందించుకోవాలని సందేశాన్నిస్తుందని పేర్కొన్నారు. సంప్రదాయాలు పర్యావరణ పరిరక్షణ సామాజిక సేవల సమ్మేళనం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ రంగోలి, దీపోత్సవ కార్యక్రమం సంప్రదాయ కళలు, సాంస్కృతిక విలువలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యానికి వేదికగా నిలిచింది. మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగిస్తూ, ప్రకృతి సిద్ధమైన అలంకరణలతో గ్రీన్ దీపావళి సందేశాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవాభావం మరింత పెంపొందాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్ జి సునీత, శ్రీకాంత్, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ హరిత, డాక్టర్ లలిత, డాక్టర్ నాగరాజు, సంతోష్ గౌడ్, డాక్టర్ రమాదేవి, పోతన్న, సునీల్, విజయ్, శ్రీకాంత్, మహిపాల్, వివిధ డిపార్ట్మెంట్ల అధ్యాపకులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో యాక్సిడెంట్ కేసును చేధించిన క్రైమ్ కానిస్టేబుల్ జాషువా





**కల్వకుర్తి నవంబర్ 7 తెలంగాణ పత్రిక**

తలకొండపల్లి మండలం అర్లకుంట తండాకు చెందిన నేనావత్ నరేష్ (35) మరియు అతని అన్న కొడుకు గౌతమ్ (13) ఇద్దరు కలిసి తేదీ 04-11-2026 నాడు రాత్రి 10:15 గంటల సమయంలో బైక్ పై హైదరాబాద్ వెళ్తుండగా మార్గమధ్యంలో గద్దగుండు గేటు సమీపంలో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్ళిపోయింది . ఈ ప్రమాదంలో నరేష్ ఎడమ కాలు విరిగిపోగా గౌతమ్ కు స్వల్ప గాయాలయ్యాయి. బాధితుడి అన్న మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి దర్యాప్తులో భాగంగా క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా గత రెండు రోజులుగా తలకొండపల్లి ఎక్స్ రోడ్ నుంచి మహేశ్వరం గేటు వరకు ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనాన్ని గుర్తించి ఊరుకొండ గ్రామానికి చెందిన వ్యక్తిగా నిర్ధారించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదం చేసి పారిపోవడం నేరమని, ఎవరైనా సరే చట్టం నుంచి తప్పించుకోలేరని, సీసీ కెమెరాలు పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తున్నాయని, బాధితులకు న్యాయం చేయడానికి తమ సిబ్బంది రేయింబవళ్లు కృషి చేస్తున్నారని, ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుని బాధ్యతని, వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. కేసును విజయవంతంగా చేధించిన క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువాను ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి, ఎస్సై కె. శేఖర్ మరియు అర్లకుంట తండా గ్రామస్తులు అభినందించారు.

# రుద్రారంలో శిలాఫలకం మాయం.. షాబాద్ పోలీసులకు ఫిర్యాదు

**-మహిళా సంఘం భవనం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకం తొలగింపు.. పలువురిపై కేసు నమోదు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,నవంబర్ 7,(తెలంగాణ పత్రిక)**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం రుద్రారం గ్రామంలో మహిళా సంఘం భవనం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకం తొలగింపు ఘటన కలకలం రేపింది. భవన ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు తొలగించి తీసుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 6వ తేదీన ఉదయం 9 గంటలకు రుద్రారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించి శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. అయితే, మరుసటి రోజు నవంబర్ 7న మధ్యాహ్నం 2 గంటల సమయంలో కొందరు వ్యక్తులు శిలాఫలకాన్ని తొలగించి తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై గొల్లగూడెం యాదిరెడ్డి (46) షాబాద్ పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు బండ అజయ్, బండి దయాకర్, అల్లాడ భరత్ కుమార్‌తో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. శిలాఫలకం తొలగింపు వెనుక గల కారణాలు ఏమిటి? ఈ ఘటనలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ ని ఘనంగా సన్మానించిన బీసీ నాయకులు



**మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 7:(తెలంగాణ పత్రిక):-**

మహాత్మ జ్యోతిరావు పూలే ని గుర్తించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి బీసీ జేఏసీ తరఫున ఘన సన్మానం. ఈరోజు మిర్యాలగూడ స్థానిక శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి ని బీసీ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, దాసరాజు జయరాజు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల కాలనీకి మహాత్మ జ్యోతిరావు పూలే పేరుతో నామకరణం చేయడం పట్ల యావత్ బీసీ సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. ఈ నిర్ణయంతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పేరు చిరస్థాయిగా గుర్తుంటుందని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రా సిస్టమ్ కాకుండా, క్షేత్రస్థాయిలో ఎంక్వయిరీ చేసి నిజమైన నిరుపేదలను గుర్తించి వారికే ఇండ్లు కేటాయించాలని శాసనసభ్యులు కి జేఏసీ నాయకులు విన్నవించారు. ఈ సన్మాన కార్యక్రమంలో చెనగోని యాదగిరి, బలుగూరి శ్రీనివాస్, పోలగాని వెంకటేశ్వర్లు, మనీ, ఎస్.కే. జానీ, బసవయ్య గౌడ్, వెంకన్న, యాదయ్య, బంటు కిరణ్, దళిత సంఘ నాయకులు పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో గుర్తుతెలియని మహిళ మృతదేహం కలకలం

-మృతురాలి వివరాల కోసం పోలీసుల ఆరా.. ఫొటోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయాలని విజ్ఞప్తి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (తెలంగాణ పత్రిక)



షాద్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం వెలుగుచూడటంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గాయత్రి హాస్పిటల్స్ పక్కన ఈ నెల 6వ తేదీన మహిళ మృతి చెంది ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, తదుపరి చర్యల్లో భాగంగా మృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) మార్చురీకి తరలించి భద్రపరిచారు. మృతురాలికి సంబంధించిన వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం తెలియకపోవడంతో ఆమెను గుర్తించేందుకు పోలీసులు ప్రజల సహకారం కోరుతున్నారు. మహిళను గుర్తించే దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మృతురాలి ఫొటోను వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఆమెను తెలిసినవారు స్పందించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మృతురాలి గురించి ఏవైనా వివరాలు తెలిసినవారు, ఆమెను గుర్తించినవారు ఆలస్యం చేయకుండా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు. గుర్తుతెలియని మహిళకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చి, ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం చేరేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అమృతకు బండి ఆపన్న హస్తం

-తక్షణ సాయంగా రూ. 50 వేలు పంపిన కేంద్ర మంత్రి
-తక్షణమే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయండి
-సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను కోరిన బండి సంజయ్
-ఇల్లు మంజూరయ్యాక కుటుంబానికి అవసరమైన సరుకులన్నీ ఇవ్వండి

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 07:



సొంత ఇల్లు లేక స్మశానమే నివాసంగా మార్చుకుని అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడితో కలిసి దుర్భర జీవితాన్ని గడుపుతున్న చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన మర్రిపల్లి అమృతకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బాసటగా నిలిచారు. అమృతకు తక్షణ సాయంగా రూ. 50 వేలు పంపారు. ఈ నగదు మొత్తాన్ని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ద్వారా బాధితురాలకు అందజేశారు. దీంతోపాటు జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తో కేంద్ర మంత్రి ఫోన్లో మాట్లాడుతూ అమృత దుస్థితిని వివరించారు. అమృతకు తక్షణమే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. మరోవైపు కొడుకును కోల్పోయి పుట్టెడు అమృతకు అన్ని విధాలా అండగా ఉండాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరైన వెంటనే ఆ ఇంటికి అవసరమైన సామాగ్రితోపాటు కుటుంబానికి సరిపడా నిత్యావసర సరుకులను అందించాలని కోరారు.

# తొర్రూరు అభివృద్ధికి రూ.కోటి నిధులతో పనులకు శ్రీకారం

-రూ.80 లక్షలతో సీసీ రోడ్లు.. మరో రూ.20 లక్షలతో ఇతర అభివృద్ధి పనులు
-పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం రూ.కోటి అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందులో రూ.80 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, మరో రూ.20 లక్షలతో ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. పట్టణంలోని అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ చేపట్టనున్న ఈ పనులతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. రహదారుల నిర్మాణం పూర్తయితే స్థానికులు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులు తగ్గడంతో పాటు పట్టణ మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయి. తొర్రూరు పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే శంకుస్థాపనలకే పరిమితం కాకుండా పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పట్టణవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరావు నగర్‌లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

-మూడు రోజులుగా మురుగునీటితో స్థానికుల అవస్థలు.. పట్టించుకోని అధికారులు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్, తెలంగాణ పత్రిక):



వెంగళరావు నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారింది. బ్రహ్మం టాలెంట్ స్కూల్ సమీపంలో గత మూడు రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పండుగ వేళ కాలనీలోని నాలుగు వీధుల్లో మురుగునీరు రోడ్లపైకి చేరి దుర్వాసన వెదజల్లుతోంది. వెంగళరావు నగర్‌లో పొంగిపొర్లుతున్న మురుగునీరు మధురానగర్ వరకు ప్రవహిస్తుండటంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాఠశాల సమీపంలోనే ఈ పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడంతో కాలనీలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. పండుగ సమయంలోనైనా అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. నాలుగు వీధుల్లో మురుగునీరు రోడ్లపైకి రాకుండా డ్రైనేజీ మరమ్మతులు చేపట్టి, పారిశుద్ధ్య చర్యలు అమలు చేయాలని సంబంధిత అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

-కోట్లాది రూపాయలతో పల్లెల్లో మౌలిక వసతుల కల్పన.. ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7,(తెలంగాణపత్రిక )





గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పలు గ్రామాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలంలోని పోలారంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, రూ. 10 లక్షలతో నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గోపిగడ్డలో రూ. 10 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను, రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను ప్రారంభించారు. మాచన్‌పల్లిలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని సైతం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో రహదారులు, వీధి దీపాలు, మహిళా సంఘాల భవనాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా ప్రజలకు నిరంతరం ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో ఘనంగా అలాయ్--బలాయ్

-పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య..

తెలంగాణ పత్రిక నవంబర్ 7 యాదాద్రి భువనగిరి/ ఘట్కేసర్:





అన్నోజిగూడ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలాయ్--బలాయ్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కురుమ సంఘం నాయకులు, సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు.అలాయ్--బలాయ్ వంటి కార్యక్రమాలు కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, ఆత్మీయతను పెంపొంది స్తాయని పేర్కొన్నారు. సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు.

# కార్తీక్ ఉత్సవాలకు మంత్రులకు ఆహ్వానం





తెలంగాణ పత్రిక నవంబర్ 7 యాదాద్రి భువనగిరి:

ఈనెల 20,21,22 తేదీలలో యాదగిరిగుట్ట దేవస్థాన ంలో నిర్వహించ తలపెట్టిన కార్తికోత్సవాలకు మంత్రు లకు ఆహ్వానం పలికారు.యాదగిరిగుట్ట దేవస్థానం కార్తికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్ అండ్ బి , సినిమాటోగ్రఫీ మరియు ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రులను ఆహ్వానం పలికిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్ లు శనివారం హైదరాబాద్ లోని ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఆలయ దేవస్థానం ఈవో లతో కలిసి దేవస్థానంలో నిర్వహించే కార్తీకోత్సవాల పోస్టర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి,ఎస్సీ, ఎస్టి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, ఆలయ దేవస్థానం ఈవో లతో కలిసి దేవస్థానంలో నిర్వహించే కార్తీకో త్సవాల పోస్టర్ ను మంత్రి అడ్డూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షే త్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 20, 21, 22 తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించనున్న కార్తీకోత్సవ వేడుకలు. ఈ సందర్భంగా కార్తీకోత్సవాలకు సంబం ధించిన ప్రత్యేక పోస్టర్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి కార్తీకో త్సవ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్తీక్ ఉత్సవ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొం దాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యాదగి రిగుట్ట ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సులబ్ కార్మికుల, హక్కులు, సౌకర్యాల కొరకు పోరాటాలు చేయాలి

**-సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు)**




**తెలంగాణ పత్రిక, నవంబర్07 మందమర్రి:**

సులబ్ కార్మికుల, హక్కులు,సౌకర్యాల కొరకు పోరాటాలు చేయాలని మండలంలోని రామకృ ష్ణాపూర్ పట్టణంలో ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా డి. బ్రహ్మానందం (ఐ ఎఫ్ టి యు)సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ. సింగరేణిలో దశాబ్దాలుగా సుమారు 200 లకు పైగా సఫాయి కర్మచారి వర్కర్ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనై జేషన్ సంస్థ ఆధ్వర్య ంలో విధులు నిర్వహిసు ్తన్నారు. ఈ వర్కర్స్ ను సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ స్వచ్ఛంద సంస్థ ముసుగులో దోపిడీ చేస్తుందని అన్నారు.చట్ట ప్రకారం వర్కర్స్ కి రావాల్సిన ఈ ఎస్ ఐ – ఈ పీ ఎఫ్ అమలు చేయకుండా అడ్డుపడు తున్నారని తెలిపారు.సింగరేణి యాజ మాన్యం కూడా సులభ్ సంస్థ అరాచకాలకు అడ్డుకట్ట వేయడం లేదని,ఇతర కాంట్రాక్ట్ కార్మికు లకు చెల్లించినట్టు బోనస్ చెల్లించడం లేదన్నారు. గత35 నెలలుగా పెండింగ్ లో ఉన్న ఏరియర్స్ బకాయిలు చెల్లించడం లేదుని, పెరిగిన వేతనాలు ఇవ్వడం లేదని, దశాబ్దా లుగా సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ లో పని చేస్తున్న సులభ్ వర్కర్స్ కు ప్రాణాంతక వ్యాధులు వస్తే పట్టించుకునే నాధుడే లేడని సులబ్ వర్కర్స్ ప్రతిరోజు వాడుతున్న కెమికల్ ఫినాయిల్, యాసిడ్,బ్లీచింగ్,పౌడర్ వల్ల కండ్లు, ఊపిరితిత్తులు, శ్వాసకోశ,సంబంధమైన వ్యాధులు వస్తున్నాయి. ఈ వ్యాధులతో అనేకమంది సఫాయి కర్మచారి కార్మికులు చనిపోతున్నారు.ఈ కార్మికులకు సింగరేణి హాస్పిటల్ లో వైద్య సౌకర్యం కల్పించాలని, లేదా కనీసం ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని దశాబ్దాల కాలంగా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పోరాటాల కొనసాగుతున్నాయి. అయినప్పటికీ సులబ్ కార్మి కులకు, హక్కులు ఇవ్వకుండా హైకోర్టులో కేసు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ అక్రమాలను అడ్డుకొని కార్మికు లకు రావాల్సిన న్యాయమైన హక్కులు సౌకర్యాలు ఈఎస్ఐ, ఈపీఎఫ్,బోనస్, పెండింగ్ లో ఉన్న 35 నెలల డిఏ,పెరిగిన వేతనాలు అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సులబ్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర నాయకులు గజ్జి మల్లేష్ ముత్యాల వెంక టేష్,కొండపల్లి శివ, ఎలుక పెల్లి నరసయ్య, సంపంగి అప్పారావు, మీసాల సత్యం, చునార్కర్ శేఖర్,ఉమా, కమల,జయ,ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా అనుమతుల మాటున అక్రమ వసూళ్లు!

**-ఉప్పల్ ఫైర్‌స్టేషన్‌పై ఏసీబీ దాడులు..**
**రూ.30 వేల నగదు, 80 ఆన్‌లైన్ లావాదేవీల గుర్తింపు**

**తెలంగాణ పత్రిక, (నవంబర్ 7) హైదరాబాద్ :**

దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటుకు అనుమ తులు ఇచ్చే విషయంలో అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నారనే ఆరోపణలతో హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్ ఎల్బీనగర్ ఫైర్‌స్టేషన్‌పై ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఫైర్‌స్టేషన్ సిబ్బంది వద్ద రూ.30 వేల అనధికార నగదును గుర్తించడంతో పాటు, వారి మొబైల్ ఫోన్లలో సుమారు 80 అనుమానాస్పద ఆన్‌లైన్ లావాదేవీలను గుర్తించినట్లు సమాచారం. ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం ద్వారా బాణసంచా దుకాణాల నిర్వాహకుల నుంచి రూ.500 నుంచి రూ.5 వేల వరకు చెల్లింపులు జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.తాత్కాలిక బాణసంచా దుకా ణం లైసె న్సుకు ప్రభుత్వం నిర్ణయించిన అధికారిక రుసుము కేవలం రూ.500 మాత్రమే. అయినప్పటికీ అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులతో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. మొత్తం 397 దరఖాస్తులు రాగా, వాటిలో 26 పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ లావాదేవీల వెనుక ఉన్న వ్యక్తులు, డబ్బుల చెల్లింపులకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. కోదాడలోనూ ఇలాంటి అక్రమాలకు తావులేకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ




చేపట్టాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్ణీత రుసు ములకే పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# దుండిగల్‌లో మహిళపై అత్యాచారం.. బైక్ ట్యాక్సీ రైడర్ అరెస్ట్

**తెలంగాణ పత్రిక, (నవంబర్ 7) హైదరాబాద్ :**

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళపై అత్యాచ ారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 23 ఏళ్ల బైక్ ట్యాక్సీ రైడర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో నిందితుడు ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించి అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలు కుటుంబ సభ్యు లకు విషయం తెలియజేసి పోలీసులను ఆశ్రయిం చింది. నిందితుడు గత వారం రోజులుగా బాధిత రాలిని వెంటాడుతూ ప్రేమ పేరుతో వేధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆమె ప్రతిపాదనను తిరస్కరి ంచడంతో ఈ దారుణానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని న్యా యస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు



తెలిపారు.

# బండి సంజయ్ అనుచరుడి వేధింపులు.. దివ్యాంగుడి ఆత్మహత్య

**తెలంగాణ పత్రిక, (నవంబర్ 7) హైదరాబాద్ :**

కుటుంబాన్ని వేధిస్తున్నారంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అనుచ రుడిపై ఆరోపణలు చేస్తూ కరీంనగర్‌కు చెందిన ఓ దివ్యాంగుడు హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. శనివారం పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నట్లు సమాచారం.శివ కల్లపెల్లిగా గుర్తించిన బాధితుడు.. తన కుటుంబానికి ఎదురవుతున్న సమ స్యలను వివరిస్తూ ఆత్మహత్యకు ముందు ఓ వీడి యోను సోషల్ మీడియాలో విడుదల చేశాడు. తన సోదరుడు నవీన్ బీఆర్ఎస్ యువజన విభాగంలో పనిచేస్తున్నాడని, అతడిని పార్టీ మారాలని కార్పొ రేటర్, బండి సంజయ్ అనుచరుడిగా పేర్కొంటున్న సోమిడి వేణు ఒత్తిడి చేసినట్లు ఆరోపించాడు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి తనకు మద్దతు ఇవ్వాలని నవీన్‌కు రూ.4 లక్షల చెక్కు ఇచ్చేందుకు ప్రయత్నించారని శివ వీడియోలో పేర్కొన్నాడు. ఆ ప్రతిపాదనను తిరస్కరించడంతో కుటుంబాన్ని వేధిస్తామని బెదిరించినట్లు ఆరోపించాడు. అనంతరం తమ ఇంటిని కూల్చివేస్తామంటూ నోటీసు పంపిం చారని తెలిపాడు. తనకు పుట్టుకతోనే వైకల్యం ఉం దని, ఇప్పటివరకు పది శస్త్రచికిత్సలు జరిగాయని వీడి యోలో వివరించాడు. కాగా, ఈ ఘటనపై ఇప్పట ివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని మాదాపూర్ పోలీసులు తెలిపారు.



# బ్లింకిట్ డెలివరీ బాయ్‌పై దాడి.. మతపరమైన కోణం లేదన్న పోలీసులు

**తెలంగాణ పత్రిక, (నవంబర్ 7) హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో బ్లింకిట్ డెలివరీ ఉద్యోగి హబీబ్ అన్సారీపై జరిగిన దాడి ఘటనలో మతపరమైన కోణం లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటన చిన్నపాటి వివాదం కారణంగానే జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు. బీహార్‌కు చెందిన హబీబ్ అన్సారీ నవంబర్ 3న రాత్రి ఆర్డర్ డెలివరీ చేసి గోదాముకు వెళ్తుండగా పంచవటి కాలనీ వద్ద కొందరు వ్యక్తులు దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సుమారు పది మంది తనను చుట్టుముట్టి పేరు అడిగి, ముస్లిం అని తెలుసుకున్న తర్వాత దాడి చేశారని బాధితుడు గతంలో ఆరోపించాడు.ఈ ఘటనలో కార్తీక్, రాకేశ్ అనే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు, గోదాం మేనేజర్ షేక్ మీర్ ఆలం పరారీలో ఉన్నట్లు తెలిపారు. అతడు విజయవాడలో ఉన్నట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు.ఈ ఘటనపై ముగ్గురు నిందితులతో పాటు మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులపై బీఎన్ఎస్ చట్టంలోని అక్రమ నిర్బంధం, దాడికి సంబంధించిన




సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు రాయదుర్గం పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## కోటగిరిలో యువకులకు ఉచిత శిక్షణ అవకాశం!

**-బర్డ్ (BIRD) ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ**




**కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 7.**

కోటగిరి మండల కేంద్రంలోని యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే ఉద్దేశంతో ఏసీ మెకానిక్, రిఫ్రిజిరేటర్ (ఫ్రిజ్) రిపేరింగ్ విభాగాలలో శిక్షణ ఇవ్వబడును అని నిర్వాకులు కొత్తపల్లి రమేష్ తెలిపారు.

**ఈ విధంగా శిక్షణ వివరాలు:**


శిక్షణ కోర్సు: ఏసీ మెకానిక్ మరియు రిఫ్రిజిరేటర్ రిపేరింగ్
శిక్షణ కాలం: 37 పనిదినాలు

**అర్హతలు:**

విద్యార్హత: కనీసం పదవ తరగతి (గూజ) ఉత్తీర్ణులై ఉండాలి.
వయస్సు: 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
శిక్షణ సమయంలో సౌకర్యాలు:
మధ్యాహ్న భోజన సదుపాయం కలదు.
శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ అందజేయబడును.
ఆసక్తి గల అర్హులైన యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాకులు కొత్తపల్లి రమేష్ యువకులకు కోరారు.

## నేడు షబ్బీర్ అలీ దోమకొండకు రాక

**కామారెడ్డి, నవంబర్ 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రుల ఇండ్లలో ఆదివారం దీపావళి పండుగ జరుపుకోవడానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ముఖ్యఅ తిథిగా పాల్గొంటారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారామ మధు తెలిపారు. డ్వాక్రా మహిళా సభ్యులకు మరియు లీడర్లకు మనవి చేయునది ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ అలీ దోమకొండ లోని ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు జరుపుకోవడానికి విచ్చేస్తున్నారు కావున ఇట్టి కార్యక్రమానికి సకాలంలో హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

## గాంధారిలో ఉన్న అమ్మమ్మ కి పెళ్లి పత్రిక ఇద్దామని వచ్చిన యువతి

**-ఇటీవలే నిశ్చితార్థం ఇంతలోనే గాంధారిలో యువతి దారుణ హత్య**
**-గాంధారిలో విషాదం కుటుంబంలో తీరని దుఃఖం**

**కామారెడ్డి ,నవంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**





కామారెడ్డి జిల్లా గాంధారి మండలానికి పెళ్లి పత్రిక ఇవ్వడా నికి అమ్మమ్మ ఊరికి సంతోషంగా వచ్చిన యువతి తెల్లవారుజామున విగతజీవిగా కనిపించడం గాంధా రిలో విషాదం. స్థానికులు పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం. గాంధారి మండలంలోని అంగడి బజార్ సెల్ టవర్ వద్ద నివాసముండే సిక్కు మతానికి చెందిన యువతి ఆర్తి కౌర్ (19) జీవనోపాధి నిమిత్తం హైదరాబాదులో నివసిస్తుంది. ఇటీవల ఆమెకు పెళ్లి సంబంధం కుదరగా గాంధారి లో అమ్మమ్మ ఇంటికి పెళ్లి పత్రిక ఇవ్వడానికి వచ్చి శుక్రవారం అర్ధరాత్రి ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి బయటకు వచ్చిన యువతి తిరిగి ఇంటికి వెళ్ళలేదు శనివారం ఉదయం ఆమె కనిపించడం లేదని బంధువులు చుట్టుపక్కల గాలించగా సెల్ టవర్ వద్ద ఆమె విగతజీవిగా కనిపించింది. ఆమె మృత్తితో కుటుంబం చిన్నబిన్నమైంది కొన్ని రోజుల క్రితం వరకు పెళ్లి కబుర్లతో కళకళలాడిన ఇల్లు ఒక్కసారిగా శోకంలో మునిగిపోయింది. ఇంకా కొత్త జీవితం ప్రారంభించాల్సిన వయస్సులో ఆమె ఇలా దూరం కావడం బంధువులను. గ్రామస్తులను కదిలిసింది. ఒక కుటుంబం పెళ్లి సంతోషంలో ఉండగా ఇలాంటి ఘటన జరగడం అందరిని కదిలిస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్.సదాశివనగర్ సీఐ వీరయ్య. సిఐ సంతోష్ కుమార్. ఎస్సై మహేందర్. డాగ్ స్క్వాడ్ తో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం బాన్సువాడ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహేందర్ తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్



## కాంగ్రెస్ ప్రజా పాలనలో బీసీలకు పెద్దపీట



-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి, నవంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం 38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి రూ. 88.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవోలు జారీ చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 కుల సంఘాల ప్రతినిధులకు మినిస్టర్ క్వార్టర్లో మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమ సలహాదారు హనుమంత్ రావు తో కలిసి నిధుల జీవో జారీ పత్రాలను అందజేయడం పట్ల ప్రజా పాలనలో బీసీ కులాలకు సరైన గుర్తింపు దక్కిందన్నారు కార్తీక మాసంలోనే ఆత్మ గౌరవ భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసుకుని, ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి కృషి చేస్తుందనడానికి ఇదే నిదర్శనమన్నారు ఈ ఆత్మ గౌరవ భవనాలు కేవలం నిర్మాణాలకే పరిమితం కాకుండా బీసీ విద్యార్థుల విద్య, నైపుణ్యాభివృద్ధి, వసతి, సామాజిక అభ్యున్నతికి కేంద్రాలుగా నిలుస్తాయన్నారు బీసీల ఆత్మగౌరవం, అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి, బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ,బీసీ ప్రజా ప్రతినిధులకు, కుల సంఘాల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## రక్తదానం చేస్తే క్యాన్సర్, గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ

-రక్త హీనతతో బాధ పడుతున్న ఇద్దరు మహిళలకు సకాలంలో రక్తం అందజేత

-ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా రక్తాన్ని అందజేస్తాం

-రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు

కామారెడ్డి ,నవంబర్ 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వేరు వేరు ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై నీలిమ (28),అల్లే యశ్విత (26) లకు బి పాజిటివ్ అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అధికం అజయ్ గౌడ్, మంథని దేవునిపల్లి గ్రామానికి చెందిన బత్తిని రమేష్ లు మానవతా దృక్పథంతో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ యువత రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రక్తదానం చేసే రక్తదాతలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం గుండె జబ్బులు, క్యాన్సర్,కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజేయడం జరిగిందని,రక్తదానం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడమే కాకుండా మన ప్రాణాలను కాపాడుకోవడం అనే విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.నిస్వార్థంగా రక్తదానానికి ముందుకొ చ్చిన రక్తదాతలు అధికం అజయ్ గౌడ్, బత్తిని రమేష్ లకు కృతజ్ఞతలను, అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకం బాలకిషన్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలతప్పుతున్నజిల్లా పరిషత్‌లు

-ప్రత్యేకాధికారుల పాలనలో అస్తవ్యస్తంగా తయారైన వ్యవస్థ

కామారెడ్డి, నవంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలో మినీ అసెంబ్లీగా పేరొందిన జిల్లా పరిషత్ నేడు కళ తప్పింది. జిల్లాలోని ప్రతి గ్రామానికి, ప్రతి మండలానికి అభివృద్ధికి దిశానిర్దేశం చేయాల్సిన అత్యున్నత సానిక సంస్థ నేడు నిధుల కొరతతో, పాలకవర్గం లేక సతమతమవుతోంది. పాలన పూర్తిగా పడకేసింది. జిల్లాలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీల పదవీకాలం 2024 జూలై 4వ తేదీతోనే ముగిసింది. గడువు ముగిసి రెండేళ్లు దాటినా నేటికీ కొత్త పాలకవర్గం ఏర్పాటు కాలేదు. దీంతో జిల్లా పరిషత్ పేరుకే ప్రత్యేకాధికారుల పాలనలో నడుస్తోంది. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో గ్రామాల్లోని సమస్యలను ప్రశ్నించే గొంతు లేకుండాపోయింది. పరిషత్ల పర్యవేక్షణలో కొనసాగాల్సిన పాలన క్రమంగా పడకేసింది. మండల, జిల్లా స్థాయిలో జరగాల్సిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఐదారేళ్ల క్రితం వరకు జెడ్పీ సర్వసభ్య సమావేశం అంటేనే హాట్ హాట్ గా సాగేది. గ్రామ, మండల స్థాయిలోని కీలకమైన సమస్యలు ప్రస్తావనకు వచ్చి పరిష్కారానికి నోచుకునేవి. ముఖ్యంగా ప్రస్తుతం ఎల్ నినో తీవ్రత కనిపిస్తున్న తరుణంలో పల్లెల్లో తాగునీటి ఎద్దడి నివారణ, భూగర్భజలాల పరిస్థితి, అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలు, తాగు, సాగునీటి పథకాలపై ప్రయోజనకరమైన నిర్ణయాలు జరిగేవి. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల మధ్య వాడీవేడి చర్చతో పరిష్కార మార్గాలు దొరికేవి. ఇప్పుడా పరిస్థితి జిల్లాలో పూర్తిగా కనిపించడం లేదు.మిగతా నిధులు జిల్లా, మండల పరిషత్ లకుజిల్లా పరిషత్ కార్యాలయం ఉందనే విషయాన్నే అందరూ మరిచిపోతున్న దుస్థితి నెలకొంది.

## పద్మశాలి సంఘానికి కొత్త దిశానిర్దేశం చేసే నాయకత్వం



-రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గుడ్ల మనోహర్‌కు ఘన సన్మానం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా

పద్మశాలి సామాజిక వర్గం అభ్యున్నతి కోసం నాయకత్వ బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్రీ గుడ్ల మనోహర్ గారు ఎన్నికైన సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక సేవ పట్ల అంకితభావం, సమాజ అభివృద్ధి పట్ల నిబద్ధతతో ముందుకు సాగుతున్న గుడ్ల మనోహర్‌కు రాష్ట్రస్థాయి బాధ్యతలు దక్కడం పద్మశాలి సమాజానికి సంతోషకరమైన పరిణామంగా పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక వ్యక్తికి లభించే పదవి కేవలం హోదా మాత్రమే కాదు బాధ్యతలకు ప్రతీక. ముఖ్యంగా రాష్ట్ర స్థాయిలో ప్రధాన కార్యదర్శి వంటి కీలక బాధ్యతలు చేపట్టడం అంటే సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలను అర్థం చేసుకుని వారి అభ్యున్నతికి కృషి చేయాల్సిన గొప్ప అవకాశం. ఈ నేపథ్యంలో గుడ్ల మనోహర్‌కు దక్కిన బాధ్యతలు ఆయనపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. పద్మశాలి సమాజం అనగానే గుర్తుకొచ్చేది తరతరాలుగా వస్తున్న నేతన్నల కష్టాలు, శ్రమ, కళానైపుణ్యం, ఆత్మగౌరవం. అటువంటి సమాజానికి సంఘటిత శక్తిని అందించడం, యువతకు ప్రోత్సాహం కల్పించడం, విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో సామాజిక వర్గానికి మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయడం నేటి నాయకత్వం ముందున్న ముఖ్యమైన లక్ష్యాలు. గుడ్ల మనోహర్ తనకు లభించిన ఈ బాధ్యతను సమాజ సేవకు ఒక గొప్ప అవకాశంగా మలుచుకుని పద్మశాలీల ఐక్యతకు కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలి సంఘాలను సమన్వయం చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమం కేవలం ఒక నాయకుడిని గౌరవించడానికే పరిమితం కాకుండా సమాజానికి సేవ చేసే వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించాలనే సందేశాన్ని చాటిచెప్పింది. గుడ్ల మనోహర్‌కు లభించిన ఈ గౌరవం మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. సన్మానం ఒక గౌరవం అయితే సమాజ అభ్యున్నతికి చేసే సేవే అసలైన గుర్తింపు. గుడ్ల మనోహర్ తన కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగి తెలంగాణ పద్మశాలి సమాజ ఐక్యతకు అభివృద్ధికి మరింత కృషి చేయాలని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.





## కేతేపల్లి పోలీస్ స్టేషన్ నమోదు అయినా హత్య కేసులో నిందితురాలికి జీవిత ఖైదు

తెలంగాణ పత్రిక న్యూస్ నవంబర్ 7 కేతపల్లి ప్రతినిధి.

నల్గొండ జిల్లా కేతేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో ప్రధాన నిందితురాలికి నల్గొండ ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. కేతేపల్లి PS Cr. No. 79/2019 U/s 120(B), 452, 302, 201 r/w 34 IPC SC No.181/2021 కేసులో 06.11.2026 తేదీన గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి ఎన్. రోజా రమణి గారు, స్పెషల్ సెషన్స్ జడ్జి ఫర్ ఎస్సీ/ఎస్టీ కేసెస్ కమ్ II అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, నల్గొండ వారు తీర్పు వెల్లడించారు. ఈ కేసులో ఏ-1 ముషం అంతమ్మకు IPC సెక్షన్ 302 కింద హత్య నేరానికి జీవిత ఖైదు రూ.5,000 జరిమానా, సెక్షన్ 120-B కింద నేరపూరిత కుట్రకు జీవిత ఖైదు మరియు రూ.5,000 జరిమానా, సెక్షన్ 452 కింద గృహంలోకి అక్రమంగా ప్రవేశించిన నేరానికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.5,000 జరిమానా, సెక్షన్ 201 కింద సాక్ష్యాధారాలను తారుమారు చేసిన నేరానికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధించారు. మొత్తంగా రూ.20,000 జరిమానా విధించడంతో పాటు, జరిమానా చెల్లించని పక్షంలో ప్రతి నేరానికి అదనంగా నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయస్థానం ఆదేశించింది.

## ఆలేరులో అమరవీరుల వర్ధంతి సభ

తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఆలేరు:

భూమి కోసం భుక్తి కోసం సమ సమాజ మార్పు కోసం ఎంతోమంది కమ్యూనిస్టు విప్లవోద్యమ నాయకులు పోరాడి అమరులైనారని దుబ్బాక నరసిం హారెడ్డి, అయిలి వీరస్వామి, మొరిగాడి మైసయ్య తదిత రులను తలుచుకుంటూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో శనివారం సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అన్న మాట్లాడుతూ విప్లవ ఉద్యమంలో అమరులైన అమరులందరికీ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు కేవిడి ఉప్పలయ్య, సీనియర్ అడ్వకేట్ పేంట రమేష్, సావిత్రి, పాండు, అంజిబాబులు పాల్గొన్నారు.




## పద్మశాలి సమాజంలో ఐక్యతా ఉద్యమం సిరిసిల్లలో రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు

-నెల రోజుల్లోనే 10 వేల సభ్యత్వాలు పూర్తి..

2027 చివరి నాటికి 50 వేలే ధ్యేయంగా పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ కార్యవర్గం మహోద్యమం

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల



సిరిసిల్ల నేతన్నల క్షేత్రంలో పద్మశాలి సమాజ ఐక్యత, సంక్షేమం మరియు పారిశ్రామిక సాధికారతే ప్రధాన ధ్యేయంగా పట్టణ పద్మశాలి సంఘం (రిజిస్ట్రేషన్ నెం. 590/2025) చేపడుతున్న బృహత్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. సిరిసిల్ల శివనగర్‌లోని చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయం పక్కన శైవక్షేత్ర ప్రాంగణంలో ఉన్న పద్మశాలి సంఘం ప్రధాన కార్యాలయం కేంద్రంగా పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాదాస్ శ్రీనివాస్ నేతృత్వంలో ఈ డ్రైవ్ అత్యంత వ్యూహాత్మకంగా కొనసాగుతోంది. ప్రారంభించిన నెల రోజుల వ్యవధిలోనే ఏకంగా 8,000 నుండి 10,000 సభ్యత్వాలు నమోదు కావడం పట్టణ సామాజిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

నెల రోజుల్లోనే ఊహించని స్పందన.. శ్రేణుల్లో నవోత్సాహం

గతంలో ఎన్నడూ లేని విధంగా సిరిసిల్ల పట్టణ వ్యాప్తంగా పద్మశాలి బంధువుల నుంచి ఈ సభ్యత్వ నమోదుకు అపూర్వ స్పందన లభిస్తోంది. పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అందించిన వ్యూహాత్మక దిశా నిర్దేశంతో కార్యవర్గ సభ్యులు గడప గడపకూ తిరుగుతూ నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తూ చేపడుతున్న ఈ డ్రైవ్ వల్ల కేవలం ముప్పై రోజుల్లోనే 10 వేల మైలురాయిని చేరుకోవడం నాగుల శ్రీనివాస్ కార్యవర్గం యొక్క కార్యదీక్షతకు, శ్రమకు నిదర్శనంగా నిలుస్తోంది.

దశలవారీగా బృహత్ లక్ష్యాలు.. 2027 నాటికి 50 వేల మైలురాయి

కేవలం ఒకే రాత్రిలో సాధించే ప్రచారం కాకుండా, సమగ్ర ప్రణాళికతో నాగుల శ్రీనివాస్ తన బృందంతో కలిసి సుదీర్ఘ లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. వచ్చే మార్చి నాటికి 25,000 నుండి 30,000 సభ్యత్వాలను పూర్తి స్థాయి నమోదు చేయాలని పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. అంతటితో ఆగకుండా, 2027 చివరి నాటికి ఏకంగా 50,000 సభ్యత్వాల నమోదును పూర్తి చేసి సిరిసిల్ల పద్మశాలి సంఘాన్ని రాష్ట్రంలోనే తిరుగులేని మహా శక్తిగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.

సామాజిక సాధికారతకు బలమైన పునాది

రాజకీయంగా, పారిశ్రామికంగా, చేనేత-జౌళి రంగాల్లో సిరిసిల్ల పద్మశాలి సమాజం అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో సమాజానికి దక్కాల్సిన హక్కులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే బలమైన సభ్యత్వ పునాది అత్యంత అవసరం. పారదర్శకమైన నిబంధనలు, అధికారిక రిజిస్ట్రేషన్ ప్రాతిపదికన నాగుల శ్రీనివాస్ అందిస్తున్న నాయకత్వం ద్వారా పద్మశాలి సమాజం తమ గొంతుకను మరింత బిగ్గరగా వినిపించే అవకాశం ఏర్పడింది. యువతను, అనుభవజ్ఞులను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేస్తూ సాగుతున్న ఈ సభ్యత్వ సమరం రాబోయే రోజుల్లో సిరిసిల్లలో పద్మశాలి సమాజ ప్రగతికి, సుదీర్ఘ ఐక్యతకు సజీవ నిదర్శనంగా నిలవనుంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143